# ఏడురోజులలో ముక్తికోసం పరీక్షిత్తుకు

# శుకబ్రహ్మ చెప్పిన భాగవత కథలు

## ఆరవ రోజు కథ 64 పేజీలు

దశమస్కందము 1వ పద్యం నుండి .....

**ఆధారము : పోతన భాగవతము**


| | | |
|---|---|---|
| **1.** | **బ్రహ్మాదిదేవతలు చేసిన శ్రీకృష్ణ స్తుతి** | 2 |
| 2. | పూతన, శకటాసురుడు, తృణావర్తుడు | 5 |
| 3. | బలరామకృష్ణుల క్రీడలు | 6 |
| 4. | ఋతువర్ణన | 16 |
| **5.** | **గోపికా వస్త్రాపహరణం** | 18 |
| 6. | గోవర్ధనగిరి | 22 |
| 7. | శరద్రాత్రి | 24 |
| 8. | భ్రమరగీతము | 40 |
| **౯.** | **ప్రద్యుమ్నకుమార చరిత్ర** | 52 |
| 10. | శతధన్వుడు, సత్రాజిత్తు, సత్యభామ | 54 |
| 11. | కాళింది, మిత్రవింద, నాగ్నజిత్తు, భద్ర, లక్షణ | 58 |
| **12.** | **నరకాసుర వధ** | 59 |
| **13.** | **పారిజాతాపహరణం** | 62 |


This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

## 1. బ్రహ్మాది దేవతలు చేసిన శ్రీకృష్ణస్తుతి :

పరీక్షిన్మహారాజా! బ్రహ్మదేవుడు, భూదేవిని, దేవతలనూ వెంటబెట్టుకొని విష్ణువును దర్శించడానికి బయలుదేరాడు. పురుషసూక్తం పఠించి అద్భుతమైన సమాధి స్థితిలో ప్రవేశించాడు. బ్రహ్మదేవుడు దేవతలారా! నేను విన్నమాట వివరిస్తాను వినండి. దేవతలైన మీరంతా యాదవకులంలో జన్మించండి. విష్ణువు వసుదేవునికి పుత్రుడుగా జన్మించి, ఆదిశేషుడు హరికళతో విష్ణుని అన్నగారుగా పుట్టగలడు. అని చెప్పి బ్రహ్మలోకానికి వెళ్ళిపోయాడు.

శూరసేనుడి కుమారుడైన వసుదేవుడు దేవకిని పెండ్లి చేసుకొని రథమెక్కి బయలుదేరాడు. కంసుడు రథం తోలసాగాడు. అప్పుడు ఆకాశవాణి ఇలా పలికింది. కంసా! అష్టమ గర్భంలో దేవకికి పుట్టినవాడు నిన్ను సంహరిస్తాడు అన్నది. కంసుడా మాటలకు ఉలిక్కిపడ్డాడు. వెంటనే దేవకిని నరకబోయాడు. అప్పుడు వసుదేవుడు బావా! ఈమెకు పుట్టిన కొడుకులనందరినీ నీకు సమర్పిస్తాను వారిని నీవు చంపుదువు కాని అన్నాడు. వసుదేవుడు దానికి అంగీకరించి వెళ్ళిపోయాడు. ఆమెకన్న మొదటి కుమారుని కంసునికి అప్పగించాడు. వీని వలన నాకు భయంలేదు ఎనిమిదవ పుత్రుడే నా మృత్యువట అని ఆ బిడ్డను వసుదేవునికిచ్చి వేశాడు.

నారదమహర్షి కంసుని వద్దకు వచ్చి యాదవులంతా దేవతలని, తాను రాక్షసుడని చెప్పగా దేవకికి గలిగిన బిడ్డలను వెంటనే సంహరించాడు. తండ్రియైన ఉగ్రసేనుని పట్టి కారాగారంలో పెట్టాడు. ఆదిశేషుడనబడే విష్ణుదేవుని తేజస్సు దేవకీదేవి గర్భాన ఏడవదిగా ప్రవేశించింది. హరి యోగమాయాదేవితో ఇట్లా అన్నాడు. దేవకి కడుపులో ఉన్న శేషుడనే తేజస్సును నీవు బయటికి తీసి రోహిణి గర్భాన ప్రవేశపెట్టు నేను నా అంశతో దేవకికి జన్మిస్తాను అన్నాడు. యోగ మాయాదేవి ఆలానే చేసింది. రోహిణికి పుట్టినవాని పేరు సంకర్షణుడు, బలభద్రుడు రాముడు అనే పేర్లతో పిలువబడ్డాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ఇప్పుడు విష్ణువు తన తేజాన్ని దేవకీదేవి గర్భాన ప్రవేశపెట్టాడు. దేవకి దేవి గర్భంలో పెరుగుతున్నాడు. కంసుడు చెల్లెలిని చంపడం మహాపాపం అని గట్టిగా భావించాడు. కంసుడు విష్ణువును శత్రువుగా చూడడంతో అతని పరిస్థితి ఇలా ఉంది.

**1. కం॥ తిరుగుచుఁ గుడుచుచుఁ ద్రాగుచు**
**నరుగుచుఁ గూర్చుండి లేచు చనవరతంబున్**
**హరిఁదలచి తలఁచి జగ మా**
**హరిమయ మని చూచెఁ గంసుఁ డాఅని యలుకన్** (10-85)

బ్రహ్మాది దేవతలు దేవకీ గర్భస్థుండగు శ్రీకృష్ణుని స్తుతించి వెళ్ళిపోయారు. దేవకీదేవి అర్ధరాత్రివేళ విష్ణువును ప్రసవించింది. వసుదేవుడు విష్ణువే ఈ పాపడు అని సాష్టాంగపడి నమస్కారం చేశాడు. దేవకి ఇలా అనింది.

**2. నలిన లోచన! నీవు నిక్కము నాకుఁబుట్టెద వంచు నీ**
**ఖలుఁడు గంసుఁడు పెద్దకాలము కారయింట నడంచె దు**
**ర్మలినచిత్తుని నాజ్ఞ సేయుము మమ్ముఁగావుము భీతులన్**
**నులుసులేక ఫలించె నోఁచిన నోము లెల్లను నీవయై** (10-130)

దేవకీదేవితో విష్ణువు ఇలా అన్నాడు. అమ్మా! పూర్వం నీవు పృశ్ని అనే మహాపతివ్రతగా పుట్టావు. వసుదేవుడు 'సుతపుడు' అనే ప్రజాపతి పంద్రెండు వేలదివ్య సంవత్సరాలు తపస్సు చేసి నాతో సాటియైన కొడుకును ప్రసాదించమని నన్ను అర్థించారు. నేను మీ దంపతులకు జన్మించాను. అప్పుడు నాపేరు 'పృశ్ని గర్భుడు'. రెండవ జన్మలో మీరు అదితి, కశ్యపులకు వామనుడై జన్మించాను. అప్పుడు ఇంద్రుడు నాకు అన్న. మూడవ జన్మలో మీకిప్పుడు కుమారుడుగా పుట్టాను. ఇకముందు మీరు జన్మఎత్తరు. అప్పుడు దేవకీ వసుదేవులు దిగ్భ్రాంతులై అతనినే చూస్తూ ఉండిపోయారు. వసుదేవుడు తానుచేయవలసిన పనులను శ్రీహరి సంకల్పం వలన గ్రహించాడు.

వసుదేవుడు పసిబిడ్డను చేతుల్లోకి ఎత్తుకొనగానే ఆదిశేషుడు పడగలు విప్పి ఆ బాలునికి గొడుగులాగా నడచాడు. అప్పుడు యమునానది వసుదేవునకు

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

దారిచ్చింది. యశోదాదేవి నిద్రిస్తున్న స్థలం వద్దకు చేరాడు. ఆమె ప్రక్కలో నల్లనయ్యను పడుకోబెట్టి ఆమె ప్రక్కలో నున్న కుమార్తెను ఎత్తుకొని బయలుదేరాడు. దేవకి ప్రక్కలో మెల్లగా పడుకోబెట్టాడు. చిన్నిపాప అప్పుడు కేరున ఏడ్చింది. కంసుని వద్దకు పరుగెత్తుకు వెళ్ళి దేవకి ప్రసవించిందని చెప్పారు. కంసుడు పరుగున వచ్చి చిన్ని పాపను చంపబోయాడు. దేవకి ఇట్లా అన్నది.

**3.శా॥ అన్నా! శమింపుమన్న! తగదల్లుఁడు గాఁడిది మేన గోడ లా**
**మన్నన సేయుమన్న! విను మానినిఁ జంపుట రాచపాడి గా**
**దన్న సుకీర్తివై మనఁగ దన్న! మహాత్ములు వోవు త్రోవఁబో**
**వన్న! భవత్సహోదరిఁ గదన్నఁ నినున్ శరణంబు వేఁడెదన్** (10–150)

పసిబిడ్డలైన ఆరుగురు కొడుకులను వధించావు. ఇది కోడలవుతుంది. అన్నా! దయచూపవా అని విలపించింది. కంసుడు నిర్దయతో ఆ పాపను విసిరినేలపై కొట్టాడు. అప్పుడాపాప నిన్ను చంపేవీరుడొకడు పెరుగుతున్నాడులే అని అదృశ్యురాలైంది. అపుడు కంసుడు కంటనీరుపెట్టుకొని దేవకీ వసుదేవులను కరుణించమని వేడుకొన్నాడు. కంసుడు విష్ణువు ఎక్కడు పుట్టాడో తెలుసుకో వలసిందిగా మంత్రులను ఆదేశించాడు. అక్కడ వ్రేపల్లెలో నందుడు కొడుకు పుట్టినందుకు ఎన్నో వేడుకలు జరిపించాడు. గోప యువతులు ఇలా పాటలు పాడారు.

**4. ఆ॥ ఏమినోము ఫలమొ యింత ప్రొద్దొక వార్త**
**వింటి మబలలార! వీను లలర**
**మన యశోద చిన్ని మగవానిఁ గనె నట**
**చూచిత్త మమ్మ సుదతులార!** (10–184)

గోపికలు 'ఇదే నీకు శ్రీరామరక్ష' అని దీవించారు.

**5. కం॥ జోజో కమలదళేక్షణ! జోజో మృగరాజమధ్య! జోజో కృష్ణా**
**జోజో పల్లవకర పద! జోజో పూర్ణేందువదన! జోజో యనుచున్**
(10–190)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

## ౨. పూతన - శకటాసురుడు - తృణావర్తుడు :

జగత్తులకు తల్లీదండ్రీ అయి తల్లిపాలు అనేవి ఎరుగని వాడు నేడు యశోదాదేవి చనుబాల రుచి మరిగాడు. నందుడు ఏటా చెల్లించవలసిన పన్నులను సమర్పించి వసుదేవుని చూచి పరామర్శించుకొన్నాడు. కంసుడు ప్రేరేపించిన పూతన అనే రాక్షసి నందుని ఇంటికి వెళ్ళి తనపాలిండ్లకు హత్తుకుంది. 'పాలు త్రాగునానా్న' అని అనగా చన్నునోట పెట్టుకొని సత్తువ అంతా త్రాగేసి చివరకు ప్రాణాలు త్రాగేశాడు. పూతన గిలగిల లాడింది. చివరకు కళేబరమైంది. పూతన కళేబరాన్ని కట్టెలతో కాల్చినపుడు సువాసన వచ్చింది. అంటే పాపాలన్నీ హరించుకొనిపోయి బాలహంతుకురాలు కూడా స్వర్గానికి వెళ్ళిందట.

### శకటాసురుడు

ఒకరోజు నిద్రలోవున్న బాలకృష్ణుడు ప్రక్కనున్న ఒక బండిని ఒక తన్నుతన్నాడు. ఆ బండిని ఈ కృష్ణుడు తన్నగానే అమాంతంగా పైకి వెళ్ళి పోయిందని బాలురు చెప్పారు.

**6. శా॥ బాలుండెక్కడ? బండియెక్కడ? నభోభాగంబుపైఁ జేద్పడం**
**గాలం దన్నుట యెక్క? డేల పడుచుల్ గల్లాడి; రీ జడ్డుఁబ**
**ల్కే లోకంబున నైనఁ జెప్పఁబడునే యేచందమో కాక యం**
**చాలాపించుచు వ్రేలు వ్రేతలుఁ బ్రభూతాశ్చర్యులై రందఱున్** (ద.స్క. 257)

వృద్ధులైన గోపకులు అని ఊహించి శాంతి విధానాలను నిర్వర్తించారు.

### తృణావర్తుడు:

ఒకనాడు బాలకృష్ణుడు యశోద ఒళ్ళో ఉండగా కొండశిఖరం లాగా బరువెక్కిపోయాడు. అప్పుడే తృణావర్తుడనే రాక్షసుడు సుడిగాలి రూపంలో కుర్రవాణ్ణిపైకి ఎత్తుకొని పోయాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**7.ఉ॥ ఇక్కడఁ బెట్టితిం దనయుఁ డిక్కడ నాడుచు నుండె గాలి దా**
**నెక్కడ నుండి వచ్చె శిశువెక్కడ మార్గము వట్టిపోయె నే**
**నెక్కడఁ జొత్తునంచుఁ గమలేక్షణ గ్రేపుఁదొలంగి ఖిన్నయై**
**పొక్కుచు వ్రాలు గోపు క్రియ భూస్థలి వ్రాలె దురంత చింతయై**(10-269)

కృష్ణుడు రాక్షసుని మెడకు తగిలించి బిగించాడు. రాక్షసుడు క్రిందరాళ్ళ మీద కూలిపోయాడు. త్రిపురాసురులపురం కూలిపోయినట్టు ఆ రాక్షసుడు నేలకూలాడు. ఆ కన్నయ్యను తెచ్చి గోపికలు యశోదకు ఇచ్చి దుఃఖం పోగొట్టారు.

ఒకనాడు గర్గుడనే మహర్షి వసుదేవుని సూచనపై వ్రేపల్లెకు వచ్చాడు. నందుడు రోహిణీదేవి కొడుకునూ, తన కొడుకునూ గర్గునికి చూపించాడు. గర్గ మహర్షి యశోదా కుమారుని ఉద్దేశించి ఈ శిశువు పూర్వం తెలుపు, ఎరుపు, పసుపు రంగులలో ఉండేవాడు. ఇప్పుడు నల్లనైనాడు. కనుక కృష్ణుడని పిలవండి. నీ కుమారుడు నారాయణునితో సమానుడు అని చెప్పి గర్గమహాముని తన ఇంటికి వెళ్ళిపోయాడు.

## 3. బలరామకృష్ణుల క్రీడలు :

**8.సీ॥ తనువున నంటిన ధరణీపరాగంబు, పూసిన నెఱిభూతి పూఁత గాఁగ**
**ముందఱ వెలుఁగొందు ముక్తాలలామంబు, తొగల సంగడికాని తునకగాఁగ**
**ఫాల భాగంబుపైఁ బరఁగు కావిరిబొట్టు, కాముని గెల్చిన కన్ను గాఁగఁ**
**గంఠమాలికలోని ఘననీల రత్నంబు, కమనీయమగు మెడకప్పుగాఁగ**
**ఆ॥ హారవల్లు లురగహారవల్లుల గాఁగ**
**బాలలీలఁ బ్రౌఢ బాలకుండు**
**శివుని పగిది నొప్పెశివునికిఁ దనకును**
**వేఱులేమిఁదెల్ప వెలయునట్లు** (10-267)

కృష్ణుడు రోజు రోజుకీ నడవడం మాట్లాడటం చక్కగా నేర్చుకొన్నాడు. నల్లనయ్య అల్లరి ఆటలు చూచి గోపికలు ఓర్పునశించి యశోదతో ఇలా చెప్పుకుంటున్నారు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**9.** కం॥ బాలురకుఁ బాలు లే వని
బాలెంతలు మొఱలు వెట్టఁ బకబక నగి యీ
బాలుండాలము సేయుచు
నాలకుఁ గ్రేవులను విడిచె నంభోజాక్షీ! (10–307)

**10.** కం॥ పడఁతీ! నీ బిడ్డఁడు మా
కడవలలో నున్న మంచి కాఁగిన పాలా
పడుచులకుఁ బోసి చిక్కిన
కడవలఁబో నడిచె నాజ్ఞగలదో లేదో? (10–308)

**11.** కం॥ మీ పాపడు మా గృహముల
నా పోవఁగ బాలుద్రావ నగపడ కున్నం
గోపించి పిన్న పడుచుల
వాపోవఁగఁ జిమ్ముకొనుచు వచ్చెందల్లీ (10–309)

**12.** మత్త: పుట్టి పుట్టఁడు నేడు దొంగిలఁబోయి మాయిలు సొచ్చితా
నుట్టి యందక ఱోళ్ళుఁ బీఁటలు నొక్కిపోపిడి యెక్కి చే
వెట్టఁ జాలక కుండ క్రిందొక పెద్దతూఁటొనరించి మీ
పట్టిమీఁగడ పాలుఁజేరలఁ బట్టి త్రావెఁదలోదరీ! (10–310)

**13.** కం॥ ఆడంజని వీరలపెరుఁ
గోడక నీసుతుడు ద్రావియొక యించుక తాఁ
గోడలి మూఁతింజరిమినఁ
గోడలు ముచ్చనుచు నత్తగొట్టెలతాంగీ! (10–311)

**14**కం॥ వారిల్లు సొచ్చి కడవలఁ
దోరంబగు నెయ్యి ద్రావి తుది నాకడవల్
వీరింట నీసుతుం డిడ
వారికి వీరికిని దొడ్డవాదయ్యెసతీ! (10–312)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**15. కం॥ వేలుపులటె! నాకంటెను**
**వేలుపుమతియెవ్వఁ డనుచు వికవిక నగిమా**
**వేలుపుల గోడపైనో**
**హేలావతి! నీతనూజుఁడెంగిలిఁ జెసెన్** (10-313)

**16. కం॥ వెన్నఁ దినఁగఁ బొడగని మా**
**పిన్నటి యడ్డంబు వచ్చిపితిదికిఁ దివియం**
**జన్నొడిసి పట్టి చీరెను**
**జిన్ని కుమారుండె యితఁడు? శీతాంశుముఖీ!** (10-314)

యశోదమ్మా! నీ కొడుకు ఆ కుఱ్రవాని పెదవి కొరికి తుఱ్రుమని పారిపోయాడు. మా అమ్మాయి చీర తీసుకొని పారిపోయాడు. మా అమ్మాయిని చూచి నిన్ను లేవదీసుకొని పోతాను వచ్చేస్తావా? అని అడిగాడట. ఒక యువతి కుమారులు లేరని బాధపడుతూ ఉంటే నన్ను మగడుగా చేసుకొంటే నీకు కొడుకులు పుడతారు అని మీదికి వచ్చాడు. ఒక యిల్లాలు 'నేను గర్భవతిని దూరంగా ఉండు అన్నది. గర్భవతివి కావడానికి కారణమేమిటి చెప్పు అని అడిగాడు. నా కొడుకు జుట్టును మా లేగదూడ తోకకు కట్టి దాన్ని వీధుల వెంట తోలాడు.

**17. కం॥ కదులచ్చి గలిగె నేనిం**
**గుదుతురు గట్టుదురు గాక కొడుకుల నగుచున్**
**బదుగుల వాడలపైఁ బడ**
**విదుతురె రాకాంతలెందు? విమలేందు ముఖీ!** (10-328)

**18. కం॥ ఓయమ్మ! నీ కుమారుఁడు**
**మాయిండ్లను బాలుఁబెరుఁగు మననీఁ డమ్మా!**
**పోయెద మెక్కడి కైనను**
**మాయన్నల సురభులాన మంజులవాణీ!** (10-329)

గోపికలు ఎన్నో విధాలుగా చిన్ని కృష్ణుని నేరాలు చెబుతూ ఉంటే యశోద వారితో ఇలా అన్నది.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**19. తే॥** **అన్య మెఱుఁగడు, తనయంత నాడుచుండు**
**మంచివాఁ డీతఁ డెగ్గులు మానరమ్మ!**
**రామలార! త్రిలోకాభి రామలార!**
**తల్లులార! గుణవతీమతల్లులార!** (10–332)

ఒకనాడు గోపకుమారులూ కృష్ణుణి తీసుకొనివచ్చి మన్ను తింటున్నాడని యశోద దేవితో చెప్పారు. యశోద కొడుకుతో ఇలా అన్నది.

**20. క॥** **మన్నేటికి భక్షించెద?**
**మన్నియములేల నీవు మన్నింపవు? మీ**
**యన్నయు సఖులును జెప్పెద**
**రన్నా మన్నేల మఱి పదార్థము లేదే?** (10–336)

ఆ కృష్ణుడు తల్లితో ఇలా అన్నాడు.

**21. శా॥** **అమ్మా మన్నుదినంగ నేశిశువునో? యా కొంటినో? వెఱ్ఱినో**
**నమ్మం జూడకు వీరి మాటలు మదిన్, నన్నీవు గొట్టంగ వీ**
**రీ మార్గంబు ఘటించి చెప్పెదరు కాదేనిన్ మదీయాస్యగం**
**ధమ్మాఘ్రాణము సేసి నా వచనముల్ దప్పైన దండింపవే.**(10–338)

తల్లిని మెత్తని మాటలతో శాంతింపచేసి తన నోరు తెరచి చూపాడు. యశోదాదేవి ఆ పసివాని నోటిలో బ్రహ్మాండం మొత్తాన్ని చూచింది.

**22. మ॥** **కలయో వైష్ణవ మాయయో! యితర సంకల్పార్థమో సత్యమో**
**తలఁపన్ నేరక యున్నదాననో! యశోదాదేవిఁగానో! పర**
**స్థలమో! బాలకుఁడెంత యీతని ముఖస్థంబై యజాండంబు ప్ర**
**జ్వలమై యుండుటకేమి హేతువో! మహాశ్చర్యంబు చింతింపగన్**(10–342)

ఇంత చిన్నవాడి నోటిలో బ్రహ్మాండమంతా ఎలా నిండి ఉంటుంది. విష్ణువే అయి ఉంటాడు. సర్వాత్ముడు అని మరచిపోయి ముద్దులాడింది.

ఒక నాడు యశోద పెరుగు చిలుకుతూ ఉన్నది. 'అమ్మా నాకు పాలివ్వవే' అని కవ్వాన్ని పట్టుకున్నాడు వెంటనే బాలకృష్ణుడికి పాలివ్వసాగింది. అప్పుడే పొయ్యిమీద పాలు పొంగుతూ ఉంటే యశోద చూచింది. అతణ్ణిదింపి పాలకుండ

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

దించడానికి గబగబ లోపలికి వెళ్ళింది. కోపంతో కృష్ణుడు రాతితో పెరుగు కుండను బ్రద్దలుకొట్టాడు. చిలిపి చేష్టలతో పరుగెత్తుతున్న కృష్ణుణ్ణి 'ఆగు ఆగు' అని వెంటబడింది. యోగీంద్రుల మనస్సులు కూడా వెంటబడి పట్టుకోలేని ఆ లీలా గోపాలుణ్ణి పట్టాలనే పట్టుదలతో వెంటబడి తరుమ గల్గిన ఆ యశోద ఎంత అదృష్టవంతురాలు.

"ఇకముందు దొంగతనం చేయను. ఈ ఒక్కసారికి క్షమించవే" అంటూ వుంటే అమ్మయ్య ఈ వెన్న దొంగ చిక్కాడు అంటూ పట్టుకొన్నది, నిన్ను పట్టుకోవడం నాకు తప్ప ఎవరికీ సాధ్యంకాదురా అన్నది. భగవంతుడు మామూలుగా పట్టుబడడు. యోగసాధన చేస్తే పట్టుబడకపోడు. ఒకరోజు దుడుకు బాలున్ని ఒక రోటికి కట్టివేసింది. అతడి నడుము చుట్టూ ఒక త్రాడు చుట్టింది. రెండంగుళాలు తక్కువైంది. తాళ్ళు అన్నీ వరుసగా ముడివేసినా వెలితి ఉండిపోయింది. ముజ్జగములూ దాగి ఉన్న ఆ చిరుబొజ్జను కట్టడం ఎవరితరం. యశోదాదేవి తన యింటి పనిలో ఉండిపోయింది. బాలకృష్ణుడు ఆ యింటి పెరట్లో ఉన్న రెండు పెద్ద పెద్ద మద్దిచెట్లను చూచాడు. నలకూబరుడు, మణిగ్రీవుడు అనే యక్షులు నారదుడిచ్చిన శాపం వల్ల మద్దిచెట్లుగా వున్నారు. కృష్ణుడు రోలును ఈడ్చుకుంటూ మద్దిచెట్ల మధ్యలో దూరగా అవి వేర్లతో సహా పెద్ద శబ్దంచేస్తూ నేలకొరిగాయి. యక్షులు నిద్ర మేల్కొన్నట్లు ప్రత్యక్షమైనారు.

బాలకృష్ణునికి తలవంచి నమస్కరించారు. నారదముని శాపంవల్ల నిన్ను చూడగలిగాము. నీ భక్తులను అనుగ్రహించు అనగా మీకు నాపైని భక్తి చేకూరుతుంది అన్నాడు. ఒకనాడు నందుడు ఇంకా పెద్దలు సమావేశమై ఈ ప్రదేశం వదలి 'బృందావనం' అక్కడికి వెళ్ళి పోదాం పదండి అని బయలుదేరారు. రోహిణి యశోద బలరామకృష్ణులను బండిలో కూర్చోపెట్టుకొని ప్రయాణం సాగించారు. ఇండ్లను కట్టుకొని అక్కడే నివసించారు.

ఒకనాడు ఒక రాక్షసుడు దూడరూపంలో వచ్చి తిరుగసాగాడు. కృష్ణుడు నెమ్మదిగా ఈ దూడెంత చక్కగా ఉందో చూడండి అంటూ గట్టిగా దూడను పట్టుకొని

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

వెలగచెట్టు కేసి మోదాడు. రాక్షసుడు దెబ్బతిని చచ్చి నేలకూలిపోయాడు. వెలగచెట్టు కూడా కూలిపోయింది. వత్సాసురుడు ఆలా చంపివేయబడ్డాడు.

గోప కుమారులు ఒక పెద్ద కొంగనుచూచారు. కృష్ణుని చంపటానికి అది వేచి ఉన్నది. నీటిలో మాటువేసి ఉన్న బకాసురుడనే కొంగ కృష్ణుని ముక్కుతో ఒడిసిపట్టి మింగివేశాడు. బలరాముడు కృష్ణుడు కనిపించకపోయేసరికి కంపించి పోయినాడు. బకాసురుని కంఠానికి అడ్డుపడ్డాడు. ఆ కొంగముక్కు రెండు భాగాలనూ కృష్ణుడు రెండు చేతులతోనూ పట్టుకొని గడ్డి పరకను చీల్చినట్లు నిలువున చీల్చివేశాడు. అప్పుడు దేవతలు పూలవాన కురిపించారు.

బలరామకృష్ణులూ గోపబాలురూ అందరూ కలిసి వనభోజనాలు చేయాలని సరదాపడ్డారు. చల్ది అన్నపు కావడులను పిండివంటలు మూటలు కట్టుకొని బూరలు పూరించుతూ పరుగులెత్తారు. ఇలా ఉండగా అఘాసురుడు అనే రాక్షసుడు బయలుదేరాడు. వాడు బకాసురుని తమ్ముడు. అఘాసురుడు కొండచిలువ రూపం ధరించాడు. దారిలో ఆలా నోరు తెరచి పడుకొని ఉండిపోయాడు. కృష్ణుడు లేగల గుంపులతో సహా భయంకరమైన ఆ కొండ చిలువ నోటిలో ప్రవేశించాడు. వారినందరినీ నోటిలోనికి లాక్కుని మింగివేశాడు. మ్రింగబడుతూ ఉన్న మిత్రులందరినీ చూచి కృష్ణుడు ఇలా అనుకొన్నాడు. వీరిని లంకె తగిలించినట్లు పామునోటికి అప్పగించాడు బ్రహ్మదేవుడు, కృష్ణుడు కంఠద్వారం దగ్గర చేరి దిమ్మిసకొట్టినట్లు అక్కడ ఉండిపోయాడు. పాముకు ఊపిరి వెళ్ళే దారిలేదు. కడుపుఉబ్బ సాగింది. క్రూరసర్పం కడుపులో దూరిపోయిన గోప బాలుకులను కృష్ణుడు తనకరుణ అనే అమృతవర్షంతో బ్రతికించాడు. మహా సర్పం నుండి ఒక వెలుగు వేగంగా వెలువడి కృష్ణుని శరీరంలో ప్రవేశించింది. కృష్ణుడికి జయజయ ధ్వానాలు పలికారు.

కృష్ణుడు కౌమార వయస్సులో అంటే ఐదవ ఏటనే అఘాసురుని సంహరించాడు. కృష్ణుడు ఒక కొలనును చూచి స్నేహితులతో ఇలా అన్నాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ఎండలో మ్రగ్గిపోయారు. ఆకలితో నకనక లాడుతున్నారు. చల్దులు తినడానికి అందమైన చోటు ఇది. లేగదూడలు ఈ కొలనిలో నీరు త్రాగి స్వేచ్ఛగా మేస్తూ విహరిస్తూ ఉంటాయి. మనం చల్దులు ఆరగించుదాము. గోపబాలకులందరూ 'అలాగే' అన్నారు. చల్దులను బయటికి తీసారు.

**23. మ॥జలజాంతస్థిత కర్ణికం దిరిగిరా సంఘంబులై యున్న తే**
**కుల చందంబునఁ గృష్ణునిం దిరిగిరాఁ గూర్చుండి వీక్షించుచున్**
**శిలలుం బల్లవముల్ దృణంబులు లతల్ చిక్కంబులున్ బువ్వు లా**
**కులు కంచంబులుగా భుజించి రచటన్ గోపార్భకుల్ భూవరా!** (10-495)

ఊరగాయ ముక్కలు ఊరిస్తూ తింటున్నాడొకడు. ప్రక్కవాని కంచంలోనిది లాక్కుని మ్రింగివేసి 'ఏదీ ఏమీ లేదే' అని 'బంతనె గుండ్లు' అనే ఆట ఆడుతూ ప్రక్కవారిని నవ్విస్తూ మురిసిపోతున్నారు. గోపబాలకులు భోజనాలు చేస్తూ లేగల కోసం చూస్తే అవి కనిపించలేదు. అప్పుడు కృష్ణుడు 'నేను వెదకి తెస్తాను మీరు కంగారు పడకుండా చల్దులు ఆరగించండి అని చెప్పి అడవిలో చాలా దూరం వెళ్ళాడు. కృష్ణుడు వెనుకాడకుండా లేగలను వెదకసాగాడు. ఇదంతా గమనించి మాయా బాలుని శక్తి ఎలాంటిదో పరీక్ష చేసి చూద్దామనుకొని బ్రహ్మయ్య ఆ బాలురనూ, లేగలనూ, రహస్య ప్రదేశంలో దాచివేశాడు. కృష్ణుడు విశ్వంలోని రహస్యాలన్నీ ఎరిగినవాడు బ్రహ్మదేవుని మోసమేనని గ్రహించాడు.

ఇంటికి తిరిగి వెళ్ళి మీ పిల్లలు లేరమ్మా అని గోపికలకు చెప్పడం దేనికి? నేనే గోపబాలుర రూపాలలోనూ, గోవత్సాల రూపాలలోనూ సంచరిస్తాను అని కృష్ణుడు ఆయా లేగదూడల ఆకారాలు, ఆయా గోపబాలుర ఆకారాలు తానే ధరించాడు. ఆ బాలకుల రూపంలో ఆయా ఇండ్లలో ప్రవేశించి వారి వారి వేణువుల ద్వారా వేణునాదం చేశాడు. బాలకృష్ణుడు బాలుర రూపాలూ, లేగల రూపాలూ తానే ధరించి ఇందరి రూపాలలోనూ ఉన్న తనను తాను రక్షించుకొంటూ ఆ బృందావనంలో ఉన్న గోకులంలో మహా మహిమతో ఒక్క ఏడాదిపాటు ఆడుకున్నాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

బలరాముడు దివ్యదృష్టితో శ్రద్ధగా చూచాడు. తన స్నేహితులు, లేగ దూడలు అన్నీ కృష్ణుడే అని గ్రహించాడు. ఈ విధంగా శ్రీహరి బాలురు, లేగలు తానే అయి చరించినది ఒక్క యేడాది. బ్రహ్మదేవుడు ఇలా ఆలోచించాడు. లేగల రూపంలో బాలకుల రూపంలో కనిపిస్తున్న బాలకృష్ణుని చూచి నివ్వెరపోయి ఇలా ఆలోచించుకున్నాడు. అసలైన బాలకులు లేగలు నా మాయాగుహలో ఇప్పటికీ నిద్రపోతున్నారు.

**24. కం॥ మోహములేక జగంబుల**
**మోహింపఁగ జేయ నేర్చి మొనసిన విష్ణున్**
**మోహింపించెదననియెడు**
**మోహమున విధాత దాన మోహితుఁడయ్యెన్** (10-533)

బ్రహ్మదేవుడు తలవాకిట (నోటిలో) సరస్వతి ఉన్నదనే అభిమానం వలన కొంత గర్వపడుతూ ఉండేవాడు. లక్ష్మీదేవితో కూడిన నారాయణుని ప్రతిబింబాలైన రూపాలతో విలసిల్లుతున్నారు. దేదీప్య మానంగా ప్రకాశిస్తున్న బాలురను బ్రహ్మదేవుడు చూచాడు. తన విశ్వరూపాన్ని చూచి బ్రహ్మ నివ్వెరపోయి ఉండడం గమనించాడు. కృష్ణుడు మాయాజాలాన్ని విప్పివేశాడు. తాను సృష్టించిన లీలా రూపాలనన్నింటినీ అక్కడక్కడే దాచివేశాడు. బ్రహ్మదేవుడు మృతిచెందిన వాడు బ్రతికివచ్చినట్లు తేరుకొని తెప్పరిల్లాడు. ఎదుట బృందావనం కనిపించింది. బ్రహ్మ కృష్ణుని పాదపద్మాలు తాకేటట్లు మ్రొక్కాడు. 'నేను' అనబడే నిన్ను తెలుసుకోలేదు. దానిని తెలుసుకోవటమే విజ్ఞానం, నిన్ను తెలుసుకోవడం కోసం నీ కథలు వింటూ ఉండాలి. సత్కర్మలకు ఫలితంగా భక్తి అనేది లభిస్తుంది.

'శ్రీహరి నన్ను ఏనాటికి దయతో చూస్తాడో' ఎప్పుడు నేను శ్రీహరిని చూడగలుగుతానో' అనే ఆర్తితో ఉన్నవాడు నిజమైన సంపన్నుడు, నీభక్తుడైనవాడు నీవెంటపడతాడు. పూర్వకర్మల మొత్తాన్ని మొదలంటూ తొలగించుకో గలుగుతారు. ఆలా తొలగించుకోవాలంటే అతడు 'నీవాడు' కావాలి. నిన్నే సేవించాలి. నన్ను ఆనంద పరచి నీ వైభవాన్ని చక్కగా ప్రదర్శించావు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

జగత్తును నిర్మిస్తున్నప్పుడు నావలెనూ, రక్షిస్తూ ఉన్నప్పుడు నీవలెను, లయం చేస్తూ ఉన్న సమయంలో రుద్రునివలెనూ ఆ అజ్ఞానులకు కనిపిస్తావు. నీవు భక్తులయెడల వాత్సల్యం కలవాడవు. కనుకనే గోపగోపీ జనులకు ఇంతటి భాగ్యం లభించింది. ఈ గొల్లలలో ఒక్కని పాదరేణువులలో ఒక్క కణం నా శిరసుపైన ధరించగలిగితే చాలదా? ఈ బ్రహ్మపదవి ఎందుకయ్యా నాకు' అని బ్రహ్మదేవుడు మూడుసార్లు కృష్ణునకు ప్రదక్షిణం చేసి, పాదాలకు మ్రొక్కి సెలవు తీసికొని తన సత్యలోకానికి వెళ్ళిపోయాడు. గోపబాలురు కృష్ణుని చూచి చెలికాడా! వచ్చావా! నీవు తిరిగి వచ్చే వరకు మాలో ఎవరమూ చల్దులు తినలేదు. త్వరగారా అంటూ చల్దులు ఆరగించారు.

శ్రీకృష్ణుడు అఘాసురుని చంపడం గోపాలురుతో చల్ది తినడం బ్రహ్మకు తానే అన్ని రూపాలలో ఉండటం చూపడం ఈ కథను ఎవరు చదివినా ఎవరు విన్నా వారు కోరిన కోరిక తీరుతుంది. ఒకనాడు బలరామకృష్ణులు తాళ(తాటి) వనంలో ప్రవేశించారు. అక్కడ గాడిద రూపంలో ఉన్న రాక్షసుడు బలరాముని ఒక్క తన్నుతున్నాడు. బలరాముడు ఆ రాక్షసుని ఒడిసి పట్టుకొని గిరగిర త్రిప్పి నేలపైకొట్టి వాన్ని మట్టుపెట్టాడు.

ఓ పరీక్షిన్మహారాజా! కృష్ణుడొకనాడు అడవికి వెళ్ళాడు. అక్కడ ఒక మడుగులో గోవులూ, గోపాలకులూ నీళ్ళు త్రాగి ప్రాణాలు కోల్పోయి పడిపోయారు అది కాళీయుడుండే చోటు. అది కాళీయుడనే నాగేంద్రుని విషజ్వాలల చేత అది ఉడుకుతూ ఉంటుంది. అప్పుడు గోపాల సింహుడు కడిమిచెట్టు పైకెక్కి మడుగులోకి దూకగా కాళీయుడు విజృంభించాడు. అప్పుడందరూ కృష్ణుని వెతకసాగాడు.

కృష్ణుడు ఉన్నట్లుండి తన శరీరం ఒక్కమాటుగా పెంచగా కాళీయుడు తేజస్సు కోల్పోయాడు. కాళీయుని తలపై నాట్యం చేశాడు. కాళీయుని భార్యలు కృష్ణుని శరణుకోరగా కృష్ణా! మా భర్త అయిన కాళీయుడు నేరమే చేశాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

క్షమించమని కోరారు. మా భర్తప్రాణాలు కాపాడమని కోరగా శ్రీకృష్ణుడు వారితో ఈ మడుగు వదలి సముద్రంలోకి వెళ్ళిపోవలసిందిగా ఆజ్ఞాపించాడు. ఈ కథను ఉదయం, సాయంత్రం చదువుకున్న సురక్షితంగా ఉంటారని చెప్పాడు.

కాళీయుని కథ చెప్పమని కోరగా పూర్వం పాములంటే భయపడి మధురమైన పదార్థాలను పాములకు నైవేద్యంగా పెట్టేవారు. గరుత్మంతునకవి సమర్పించేవి. కాళీయుడు మాత్రం దురహంకారంతో అంతా తినేసేవాడు. పూర్వం సౌభరి అనే ముని ఈ మడుగులో తపస్సు చేసుకుంటూ ఉండగా గరుత్మంతు డొకనాడు ఆకలితో చేపల రాజును తినివేశాడు. మిగిలిన చేపలన్నీ దుఃఖిస్తుంటే సౌభరి ఈనాటినుండి గరుత్మంతుడు ఇందులో ఉన్న చేపలను మ్రింగడానికి ప్రయత్నించాడంటే వెంటనే చచ్చిపోతాడు అని శాపం ఇచ్చాడు. కాళీయుడొక్కడే ఈ శాపమెరుగును మిగిలిన పాములేవీ ఎరుగవు. ఆ కారణంచేత కాళీయుడు ఈ మడుగులో ప్రవేశించి ఉంటున్నాడు. కృష్ణుడు గోవులనూ, గోపాలకులనూ రక్షించడానికి అతనిని అక్కడ నుండి వెళ్ళగొట్టాడు. ఇప్పుడు కృష్ణుడు మడుగులో నుంచి బయటకు రాగానే గోపాలురు పరమానందం పొందారు. ఆ రాత్రి యమునానది తీరాన్నే ఉండిపోయారు. ఆ రాత్రి ఒక పెద్ద దావాగ్ని పుట్టింది. వారందరూ ఓ కృష్ణా ఈ దావాగ్నిని త్వరగా నివారించి రక్షించవా అని కోరుకోగా తన మహాశక్తితో ఆ అడవిలో వ్యాపించిన దావాగ్నిని త్రాగివేశాడు.

బలరాముడు, కృష్ణుడు నదనదీ తీరాలలో పశువులను మేపుతూ ఉంటారు. ప్రలంబుడనే రాక్షసుడు గోపబాలుని రూపం ధరించి వారికడకు వస్తాడు. ఒకరోజు రెండు పక్షాలుగా విడిపోయి బంతులు విసురుతూ ఆటలాడుకుందాం అని కృష్ణుడొక పక్షం పెద్ద ఉద్దిగా బలరాముడొక పక్షం పెద్దఉద్దిగా చేరి ఆడుకుంటున్నారు. బలరాముని పక్షంలో శ్రీదాముడనే గొల్లపిల్లవాడు క్రీడలో ఓడినందున కృష్ణున్ని తన మీద ఎక్కించుకొని మోస్తాడు. కృష్ణుని వైపున భద్రసేనుడూ, ప్రలంబుడూ పరాజయం పొందినందున వృషభుడికి బలరాముడికి వాహనమవుతారు. ప్రలంబుడు బలదేవుణ్ణి తన మూపున మోస్తూ వడివడిగా పరుగెత్తిపోయాడు.

ప్రలంబుడు బలరాముణ్ణి కొనిపోతూ బలరాముణ్ణి మోయలేకపోతాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ప్రలంబుడు మానవరూపం విడువగా రాక్షసుడని గ్రహించి నాగలి ఆయుధంగా గల బలరాముడు ఆ రక్కసుని తల వ్రక్కలయేటట్లు పెఠీలుమని పోడిచాడు. బలరాముని పిడికిటిపోటుకు దనుజుని శీర్షం పగిలి ప్రాణాలు గోల్పోయాడు. ఇంద్రాదిదేవతలు బలరామునిపై పూలవాన కురిపించారు. ఒకరోజు అడవిలో దావాగ్నిరాగా శ్రీకృష్ణుడు నేను అగ్గిని అణచివేస్తానని చెప్పి వారిని కన్నులు మూసుకోమని చెప్పి దావానలాగ్నిని నోటితో పీల్చితాగి వేసినాడు.

### 4. వర్షఋతువర్ణనము :

వర్షాకాలం వచ్చింది. తూర్పుగాలులు మిక్కుటంగా వీచాయి. పడమట ఇంద్ర ధనుస్సు గోచరించింది. సూర్యమండలం గాలిగుడితో ఒప్పారింది. ఉత్తర దిక్కులో మెరుపు మెరిసింది. మబ్బులు దక్షిణ దిశకు తరలిపోసాగాయి. జలచర సమూహానికి సంతోషం సమకూడింది. చాతక పక్షులకు దప్పిక తీరింది. అడవులలోని దావాగ్ని అణగిపోయింది. సూర్యుడు తన కిరణ సముదాయంతో మునుపు స్వీకరించిన నీటినంతటినీ వదిలాడు. హాలికులకు ఆనందదాయమైన వర్షాకాలం వచ్చింది. యదునందనుడు గోవులను కోడెలను పూజించి వర్షలక్ష్మిని అర్థించాడు.

### శరదృతు వర్ణనము :

శరత్కాలంలో అరణ్యాలన్నీ పెరిగి బురదలెండి మెరుములు అణిగింది. శరత్తులో అశ్వాలకు హారతులెత్తినారు. రాజుల విజయప్రస్థానాలు లక్ష్మీపూజలు, దేవోత్సవాలు జరిగాయి.

**25. మ॥ ఒనరన్ వ్రేతల కించుకేని యును లేకుండగ గోపాలకృ**
**ష్ణుని కెమ్మోవి సుధారసంబు గొనుచుం చోద్యంబుగా మ్రోయుచుం**
**దన పర్వంబులు నేత్ర పర్వములుగా దర్పించె బూర్వంబునన్**
**వనితా! యెట్టి తపంబు సేసెనొకొ యీ వంశంబు వంశంబులోన్**
(10-779)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**26. శా॥ నా మోసంబున కెద్దిమేర? వినవే నా పూర్వజన్మంబులన్**
**లేమా! నోములు నోఁచుచో నకట! కాళిందీ తటిన్ వేణువై**
**భూమిం దుట్టెదనంచుఁగోరఁదగదే? బోధిల్లి యట్లైన నీ**
**బామం దిప్పుడు మాధవాధరసుధాపానంబుగల్గుంగదే.** (10–782)

ఈలా గోపకాంతలు బృందావనంలో విహరిస్తున్న మాధవుని చూచి మదన శరీర పీడిత స్వాంతలై ఏకాంతంలో చింతిస్తూ తదేక ధ్యాన పరాయణులై ఉండిపోయారు.

## హేమంత ఋతు వర్ణన :

ఉత్తరపు గాలులు వీచాయి. మింట చలి వెలుగు సహింపరానివాడయ్యాడు. దంపతులకు పొత్తు కుదిరింది. అంతటా మంచు అలముకుంది. పవళ్ళు కురుచలయ్యాయి. రాత్రి పొద్దులు హెచ్చాయి. లోకం ఉహుహు... అని గడగడ వణికింది. పడతుల పయోధరాల చెంత పురుషులులందరు జీవింపగలిగారు.

**27. క॥ ఈ హేమంతము రాకకు**
**శ్రీహరి యొక్కింత వడఁకి చింతింపంగా**
**నోహో! వెఱవకు మని తా**
**మా హరికిని శ్రీకుచంబు లభయం బిచ్చెన్** (10–806)

గోప కన్యలు కాళిందీ నదిలో స్నానంచేసి గౌరీ దేవిని ఈలా పూజించారు.

**28. క॥ ఓ కాత్యాయనీ! భగవతీ**
**నీకున్ మ్రొక్కెదము నేము నేఁ దనుకంపన్**
**మా కిందఱకును వైళమ**
**శ్రీకృష్ణుడు మగడుగాగ జేయుము తల్లీ!** (10–808)

శ్రీకృష్ణుడు మాకు ప్రాణేశ్వరుడైన రోజు మేమందరమూ నేతి వసంతాలాడుతూ పరమ భక్తితో నీకు జాతర చేస్తాం అని దేవికి నమస్కరించి హవిష్యాన్నంభుజిస్తూ వారు ఒక్క నెల కాత్యాయిని వ్రతం సాగించారు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

## 5. గోపికా వస్త్రాపహరణము :

గోపికలు ప్రాతఃకాలములోనే మేల్కొన్నారు. యమునానది తీరానికి చేరుకొన్నారు. పద్మాక్షుని మీద పాటలు పాడుతూ వేడుకతో జలక్రీడలాడినారు. పద్మదళ నేత్రలు యమునా నదీ జలాలలో మునుగుతున్నారని శ్రీకృష్ణుడు తెలుసుకున్నాడు. గోపాలురకు కను సైగ చేసి చప్పుడు కాకుండా ఆ గొల్ల చెలువల వలువలు అపహరించాడు. అంబరములు అపహరించి కడిమి చెట్టెక్కి కూర్చున్నాడు.

**29.** క॥ **మామా వలువలు ముట్టకు**
**మామా! కొనిపోకుమన్నింపు తగన్**
**మా మాన మేల కొనియెద?**
**మా మానసహరణ మేల? మానుము కృష్ణా!** (10-820)

మా మనస్సులు ఎందుకు హరిస్తావు. కృష్ణా! దొడ్డ బ్రతుకుతో వన్నెకెక్కటమో (జల రాశిలో విలసిల్లుట - మత్స్యావతారము) కూర్మితో కులమునకు ప్రతిష్ఠ కలిగించటమో (కొండను మూపున నిల్పుట - కూర్మావతారము) భూమిని రక్షించుటయో (భూదేవిని పైకి లేవనెత్తుట - వరాహావతారము) పురుష పుంగవుడై జనులను కాపాడడమో( నృసింహావతారము) దుష్టులను నిగ్రహించుటకు (వామనావతారము) క్షత్రియులను జయించువాడు (పరశురామావతారము) పెద్దలయాజ్ఞపాటించిన (శ్రీ రామావతారము) ప్రలంబాసురుని నిర్జించిన (బలరామావతారము) ప్రబుద్ధుడవై వెలుగొందిన (బుద్ధావతారము) తగునుగాని ఇటువంటి వంచకత్వం చేత మంచి పేరు లభిస్తుందా (కల్కి అవతారము) భగవంతునకు స్వపక్ష, పర పక్షములు లేవు - మా వస్త్రాలు మాకీయవయ్యా! భగవంతుని పోకడలు ఇట్టివట్టివని తెలియవు. నీవు ఏ మాత్రపు వాడవు. పరిమాణ రహితుడవు, త్రిగుణాతీతుడవు. భగవంతుడు సర్వవ్యాపి, కాలాతీతుడవు - మా వస్త్రములు మాకీయవయ్యా!

శ్రీకృష్ణుడు ఆ యింతులతో ఇట్లన్నాడు. నీటి నుండి వెంటనే వెలువడి నా దగ్గరకు రండి. మీ వలువలు తీసుకొనండి. ఇదిగో ఇప్పుడే మీకిచ్చి వేస్తాను.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ఏ పడుచువాణ్ణి పతిగా కోరి మీరీవ్రతం చేస్తున్నారో నిజం చెప్పండి? అనగా కొందరు వెలుపలికి వెళదామంటారు, వెళితే శ్రీకృష్ణుడు మన సిగ్గుదీయడం తథ్యమంటారు మరికొందరు ఎటూ తోచక తమలో ఆందోళన చెందుతారు. చిట్ట చివరకు గోప కన్యలు నీటి నుండి వెలుపలికి వచ్చారు. తమ చేతులతో మానం మాటు పరచుకొని మడుగునుండి వరుసగా వెలువడ్డారు. వారితో కృష్ణుడిట్లన్నాడు.

ఒయ్యారులారా! మీరు కాత్యాయనీ వ్రతదీక్ష నవలంబించి కూడ చీరలు ధరింపక నియమం వదలి జలకాలాడవచ్చునా? ఇది అంబికకు అపరాధం కావించటం కాదా, ఇవ్విధంగా నోములునోచే జవ్వనులు ఎక్కడైనా ఉంటారా? వ్రతఫలం దక్కాలని మీరనుకుంటే చక్కగా చేతులెత్తి నాకు నమస్కరించి మీ పుట్టములు పుచ్చుకొనండి. అనగా కట్టుకోకలు విడిచి స్నానమాడటం వ్రతభంగమన్న సంగతి తెలుసుకొని వారప్పుడు జంకుగొన్నారు. యదువల్లభునకు వంగి వందన మాచరించారు. శ్రీకృష్ణుడు ఆ చెలువలకు ఒయ్యారంగా వలువలొసగినాడు. గోపికలు తమ తపస్సు ఫలించిందని ముకుందుని చరణారవిందాలు మదిలో ధ్యానించుకుంటూ ఆనందంగా వ్రేపల్లెవాడకు వెళ్ళిపోయారు.

ఇలా గోవులను మేపుతుండగా భానుతాపం భరించలేక గోపాలకులు బడలిపోయారు. అప్పుడు గోపాలబాలకులారా? ఈ వనంలో భూసురులున్నారు. వారు వేదవేత్తలు, అంగిరసమనే సత్రయాగం చేస్తున్నారు. మీరు వారికడకు వెళ్ళండి నాపేరు, మా అన్న గారి పేరూ చెప్పి అర్థించండి. మీకు అన్నం పెడతారు. అని చెప్పగా గొల్లపిల్లలు ఆ బ్రాహ్మణోత్తముల దగ్గరికి వెళ్ళి నమస్కరించారు. బలరామ కృష్ణులు పశువులను మేపుతూ బడలి పోయారు. దయచేసి అన్నం పెట్టండి అని గోపాలురు పలుకగా ఆ విప్రులు దుర్బుద్ధితో కృష్ణుడు పంపిన గొల్లపిల్లలను ఆదరించడం మాని అన్నం లేదు లేదని అదలించి పొమ్మన్నారు. గోపబాలకులు నిరాశతో మరలివచ్చి శ్రీకృష్ణునకు విషయం వివరించారు. గోవిందుడు మళ్ళీ వారితో ఇలా అన్నాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

మీరు మరల ఆ పెద్దల నడగకండి రామకృష్ణులు ఈ వనమునకేతెంచినారని వారి పత్నులకు చెప్పండి అని అన్నారు. ఆ మాటలు వింటూనే ఆ ఉవిదలు ఉబలాట పడ్డారు. భక్ష్యములు, భోజ్యములు, లేహ్యములు, చోష్యములు, అనే చతుర్విధాహారములు పలురకాలైన పానీయములు పక్వంగా వండిన అన్నమూ పాత్రలలో నింపుకొన్నారు. జగన్నాథునకు అన్నం తీసుకొనిచెరచెర వెళ్ళిపోయారు. ఆ సుదతులు సుందరమూర్తిని హృదయమందిరాల లోనికి ప్రవేశింపజేసుకొన్నారు. హృదయాలతో అతనిని కౌగలించుకున్నారు.

మీ భర్తలు మీతో కూడియజ్ఞం నిరాటంకంగా నేరవేర్చడానికి మీరిప్పుడే యాగ వాటికకు వెళ్ళండి అని శ్రీకృష్ణుడు పలుకగా వారిట్లన్నారు. లక్ష్మీమనోహరా! పరుష వచనాలాడడం నీకు తగునా? మేమక్కడికి వెళితే వారు మరల మమ్ము గైకొంటారా? మమ్ము నీ దాసీజనంగా భావించి కాపాడు, అని బ్రాహ్మణపత్నులు పలుకగా శ్రీకృష్ణుడు ఓ ద్విజపత్నులారా? మీరు నాకడనున్నారని మిమ్ము ప్రస్తుతిస్తారు. నా మాటలు నమ్మండి. అంటూ వాసుదేవుడు వారు తెచ్చిన ఆహారాలు ఆప్తమిత్రులతో కలసి ఆరగించాడు. తమ పత్నులు ఆయన అనుగ్రహం చేత ధన్యురాంద్రుకావడం తెలిసి ఆ బ్రహ్మణ పుంగవులు తమలో తాము ఇలా చింతించారు.

అయ్యో! ఆడువారికున్న బుద్ధి మనకు లేకపోయెనే! శ్రీహరిని నేడు సందర్శించుట కరుగమైతిమే!

**30.** మ॥ **క్రతువుల్ ధర్మము మంత్రతంత్ర ధనముల్ గాలంబు దేశంబుదే**
**వతలున్ వహ్నులు మేదినీ సురులు నెవ్వాఁడిట్టి సర్వేశుఁడీ**
**క్షితి రక్షింపజనించినాఁ డెఱుగ మాశ్రీభర్తకుం గర్తకుం**
**గుతలోద్ధర్తకు మేము మ్రొక్కెదము రక్షోనాథ సంహర్తకున్** (10-875)

ఆ విప్ర పుంగవులు శ్రీహరిని అపరాధం సైరింపుమని ప్రణమిల్లినారు. ఇంద్రయాగం చేయదలచి నందుడు మొదలైన గొల్ల పెద్దలు తన దగ్గరకురాగా సర్వజ్ఞుడైన శౌరి నందమహారాజును చూచి ఇట్లన్నాడు. ఈ యజ్ఞంవల్ల ప్రయోజనం

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

మేమిటి? ఎవరి నుద్దేశించి చేయనెంచినారు. జనకా! ఈ యజ్ఞం సంకల్పించడంలో మీ ఉద్దేశమేమో నాకెరిగించండి. అనగా నందుడిట్లన్నాడు.

వర్షాధిపతియైన పర్జన్యుడు గొప్పవాడు. భగవంతుడగు దేవేంద్రుడు మేఘాలకు అధిపతియైన ఇంద్రుడు మెచ్చేటందుకుగాను 'ఇంద్రయాగం' చేస్తారు. ఆయనే అనుగ్రహిస్తే మేఘం వర్షిస్తుంది. గడ్డిమేసి మన ఆలమందలు బ్రతుకుతాయి. అపుడు నందనందనుడు తన తండ్రితో ఇట్లన్నాడు.

రజోగుణంవల్ల జగత్తు పుడుతుంది. రజోగుణంవల్లనే మేఘాలు వర్షిస్తాయి. ఇందులో మహేంద్రుని ప్రమేయం ఏముంది? దేవేంద్రుణ్ణి చూచి జంకవలసింది లేదు. మన పశువులను తృణజలాదులచే నిత్యమూ పోషిస్తున్న పర్వాతానికి యజ్ఞం చేయడం మంచి బుద్ధి అవుతుంది. ఇంద్రయాగానికి ఏమేమి సంభారాలు విచారించి ఇప్పుడు తెప్పించండి. భూసురోత్తములకు గోదక్షిణలతో కూడ సరస పదార్థ సంపన్నాలైన అన్నాలు పెట్టండి. అచంచల భక్తితో అద్రికి పూజలు గావించండి. అనగా అది విని నందుడు మొదలైనవారు 'అవునవును ఇది లెస్స' అని కృష్ణుడు చెప్పిన తీరుగానే చేస్తారు. 'ఇదిగో పర్వతం దీనిని పూజించడానికి మీరంతా రండి' అని తాను తక్షణం పర్వతాకృతి ధరించాడు.

ఆ గోపాలకులతోనే కలిసి గిరి రూపం దాల్చిన హరి తన్నుతానే ప్రత్యేకంగా పూజించుకుంటూ గొల్లలిడిన నైవేద్యమంతా ఆరగించాడు. తన్ను అనాదరించే దుర్మార్గులను ఈ కొండ పట్టిపీడిస్తుంది. అంటూ వారితోపాటు తానూ ఆ శైలానికి కేలు మోడ్చాడు. ఆక్షితి ధరానికి అందరూ ప్రదక్షిణం గావించారు. శ్రీకృష్ణునిపై పాటలు పాడినారు. గిరిప్రదక్షిణం చేసి గోపాలురు కృష్ణునితో మంద పట్టుకు వెళ్ళిపోయారు. దేవేంద్రుడు జరిగినదంతా తెలుసుకొని మేఘగణాన్ని పిలిచి ఇట్లన్నాడు. శ్రీకృష్ణుడు పూజలు సల్పి వెళ్ళిపోయాడు.

ఓ సంవర్తక మేఘములారా! అనివార్యమైన శౌర్యంతో వ్రేపల్లెలోని గోవులు, గోపకులు, హఠాన్మరణం పాలయేటట్లు రాలవాన గురియండి. దేవతా సమూహంతో మీవెంట వేగంగా వస్తాను. అనే ఆజ్ఞతో ఆ మేఘాలు పెనుగాలులచే బ్రహ్మాండం

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

చిల్లులలో నుంచి కారుతున్న బహిస్సముద్రజల ప్రవాహాలలాగా పెద్ద పెద్ద జలధారలు విరామం లేకుండా కురిశాయి. ఎంతకూ వదలని వర్షానికి తట్టుకోలేక మోరలు వంచుకొని గద్గద కంఠంతో 'అంబా'యని అరిచాయి. గగ్గోలు పడిన పల్లెనుజూచి వృద్ధులూ, ప్రబుద్ధులూఐన యాదవులు దుష్టశిక్షకుడూ, శిష్టరక్షకుడూ ఐన శ్రీకృష్ణుడికి నమస్కరించి ఇట్లన్నారు.

**31. ఉ॥ అక్కట! వానఁదోఁగి వ్రజ మాకుల మయ్యె గదయ్య! కృష్ణ నీ**
**వెక్కడనుంటి? వింత తడవేల సహించితి? నీ పదాబ్జముల్**
**దిక్కుగ నున్న గోపకులు దీనత నొంద భయాపహారివై**
**గ్రక్కున గావ కిట్లునికి కారుణికోత్తమ, నీకుఁబాడియే!** (10–905)

నీరజనయనా! మేఘబృంధం వల్ల కలిగిన భీతిని తొలగించు అని గోపవృద్ధులు పలుకగా శ్రీకృష్ణుడు ఇదంతా దేవేంద్రుడి పని అని గ్రహించాడు.

అమరాధిపత్యం అబ్బిందని దేవేంద్రుడు గంధపర్వతం ఎక్కి కూర్చున్నాడు. గోపాలులను రక్షించడం న్యాయమని సమస్త భువనాలను కాపాడే గోపాల కృష్ణుడు నిశ్చయించాడు.

## 6. శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతమునెత్తుట :

**32. కం॥ కిరియై ధరయెత్తిన హరి**
**కరి సరసిజముకుళ మెత్తుగతిఁ ద్రిభువన శం**
**కరకరుఁడై గోవర్ధన**
**గిరియెత్తెం జక్కనొక్కకేలన్ లీలన్ (ద.స్క. 914)**

అవలీలగా ఒక్క హస్తంతో గోవర్ధనాద్రిని గొడుగులాగా పైకెత్తాడు.

**33. శా॥ బాలుండాడుచు నాతపత్ర మని సంభావించి పూగుత్తి కెం**
**గేలందాల్చినలీలలేనగవుతోఁ గృష్ణుండు దా నమ్మహా**
**శైలంబున్ వలకేలఁదాల్చి విపులచ్ఛత్రంబుగాఁ బట్టెనా**
**భీలాభ్రచ్యుత దుశ్శిలాచకిత గోపీగోప గోపంక్తికిన్** (10–917)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

గోపకులారా! రండి – రండి మీరు వచ్చి మీకు నచ్చిన చోట గోసమూహంతో ఈ కొండక్రింద నిలవండి. అని

**34.శా॥ బాలుం డీఁతడు, కొండదొడ్డది, మహాభారంబు సైరింపఁగాఁ**
**జాలండో? యని దీనిక్రింద నిలువన్ శంకింపఁగాఁబోల, దీ**
**శైలాంభోనిధి జంతు సంయుత ధరాచక్రంబుపై బడ్డ నా**
**కేలల్లాడదు, బంధులార, నిలుఁడీ క్రిందంబ్రమోదంబునన్** (10–920)

అంభోజాక్షుని చేతిలో ఆ పర్వతరాజం ఒక అంబుజం వలె అలరారింది. ఈమాదిరి సప్త వాసరాలు హరి గోవర్ధనగిరి ధరించాడు. శ్రీకృష్ణుని వీరచరితం విని మబ్బులను మరలించుకొని చంద్రుడు వెళ్ళిపోయాడు. ఇంద్రుడు గోపకులందరూ అద్రి అడుగు నుండి వెడలివచ్చారు. నందుదు, బలరాముడు, రోహిణి, యశోద కృష్ణుని కౌగలించుకొని శుభవాక్యాలు పలికినారు.

**35.సీ॥కన్నులు దెఱవని కడుఁజిన్ని పాపఁడై, దానవిఁజనుఁ బాలు ద్రాగి చంపె**
**మూఁడవ నెలనాఁడు ముద్దుల బాలుఁడై, కోపించి శకటంబుఁ గూలఁదన్నె**
**నేఁడాది కుఱ్ఱఁడై యెగసి తృణావర్తు, మెడఁ బట్టుకొని కూల్చి మృతునిజేసెఁ**
**దల్లి వెన్నెలకునై తను ఱోలఁగట్టినఁ గొమరుఁడై మద్దుల గూల నీడ్చెఁ**

**తే॥ బసులఁ గ్రేపులఁ గాచుచు బకునిఁజీరె**
**వెలఁగతో వత్సదైత్యుని వ్రేసి గడపె**
**సబలుఁడై ఖరదైత్యుని సంహరించె**
**నితఁడు కేవలమనుజుఁడే యెంచిచూడ** (10–930)

ప్రలంబాసురుని బలరామునిచే చంపించడం, దావానలం మ్రింగివేయడం యమునా హ్రదమునుండి కాళీయుని వెడలగొట్టడం వింతగా వుంది.

**36. కం॥ ఏడేండ్ల బాలుఁడెక్కడ?**
**క్రీడం గరి తమ్మియెత్తు క్రియనందఱముం**
**జూడగిరియెత్తు టెక్కడ?**
**వేడుక నొకచేత నేఁడు వెఱఁగొఁ గాదే.** (10–932)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

గోపనాయకా! తండ్రీ! నీ కొడుకు మానవమాత్రుడు కాడయ్యా! అప్పుడే దేవేంద్రుడు నందకుమారుని పాదారవిందాలు పూజించాడు. నావంటి మూర్ఖులను శిక్షిస్తే తక్కినవారు గర్వం విడిచి పెద్దలు నడచిన మార్గం బుద్ధికలిగి అనుసరిస్తారు. ఒక్కొక్క లోకమునే పాలిస్తూ గర్వంతో నిక్కి నీల్గి ప్రభువులమంటూ నావంటివారు నీ ప్రభావం గుర్తించలేరు. దేవా! నీ విచిత్రలీలా వైభవం ఎరుగుటకు నేనెంతవాణ్ణి. ఇంద్రుని మాటలు విని వాసుదేవుడు అతడితో ఇట్లన్నాడు.

ఐరావతవాహనా! నీ యధికారం నిర్వహించుకో, ఇంద్రాధిపత్యం వల్ల గర్వించకు. ఇకవెళ్ళు. నీకు భద్రమగుగాక. అని అనంతరం అమర వల్లభుడు ఐరావతగజం తన తొండంనిండా కొనితెచ్చిన మందాకినీ నదీ జలాలతో పుండరీ కాక్షుణ్ణి అభిషేకించాడు. దేవేంద్రుడు గోవిందుని అధిపతిగా అభిషేకించి దేవతా సమూహంతో దివిజ లోకానికి వెళ్ళినాడు.

నందరాజు ఏకాదశీ పుణ్యదివసాన ఉపవాసం చేసి విష్ణుపూజ గావించాడు. అసురవేళయని గమనింపక తెల్లవారకమునుపే ద్వాదశీస్నానం చేయడానికని యమునానది కేగి నీటిలో దిగినాడు. వరుణుని దూత నందుని పట్టుకొని వరుణ పట్టణానికి కొనిపోయాడు. శ్రీకృష్ణుడు తమ జనకున్ని మోసగించి వరుణ భృత్యుడు అపహరించుకుపోయి వరుణ లోకాన్ని చేర్చడం తెలుసుకొన్నాడు. వరుణుడు ప్రభూ! నా గృహానికి తమరు విజయం చేసారు అని ఆప్యాయంగా పలికాడు. నా భృత్యుడు వివేకం లేక నీతండ్రి నిక్కడికి గొనితెచ్చాడు. చేసిన తప్పుమన్నించమని కోరగా వరుణుని హృషీకేశుడు కరుణించాడు. ఆయన తన జనకుని తోడ్కొని గోకులానికి తిరిగి వచ్చాడు.

### ౭. శరద్రాత్రి:

కృష్ణుడు యమునా తీరంలో బృందావనంలో లోకమును సమ్మోహింపజేసే ఒక మోహనగీతం మురళిపై ఆలపించినాడు. గొల్లజవరాండ్రకు ఏ పనులు చేయడానికి వారికి చేయాడ లేదు. ఆవులకు దూడలను విడవ మరచారు. విడిచి కూడా పాలు పిదకలేదు. పిదికి కూడ పిదికిన పాలు కాచలేదు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

కాచి కూడా కాగినపాలు దించలేదు. దించికూడా దించిన పాలు పిల్లలకు పోయలేదు. పోసికూడా భర్తలకు సేవచేయలేదు. జేసికూడా అన్నము ఆరగించలేదు. ఆరగించికూడా పూలు ధరింపలేదు ధరించికూడా సొమ్ములు దాల్చలేదు. తాల్చికూడా మందపట్టుల కడ ఉండలేదు. కాటుకలు చక్కగా దిద్దుకొనలేదు. కేశములు సవరించుకొనలేదు. స్తనములపై చందనం అలందుకోలేదు. పైటలు విప్పి కప్పుకోలేదు. చెలిమికత్తెలకు చెప్పలేదు. తోబుట్టువులు, పతులు, మామలు, మరదులు, పిల్లలు అడ్డము వచ్చివలదని వారించిననూ వెనుకకు మరలినవారు లేరు. గోకులం నుండి నందనందనుని సందర్శనకు వెళ్ళినారు. ప్రభువైన రమాపతిని ఉపపతిగా నెంచుకొని తమ మన స్సీమలోనే ఆలింగనం చేసుకొని పరవశించిపోయారు.

ఓ తీవ బోడులారా! మీ మంద పట్టునకు ఆనందంతో మరలి పొండి, ఈ తెగువతో కూడిన పనులు మీకు తగవు. చెలువలారా! నా పైని పాటలు పాడుట, ఇలా నా యెడ మనసుంచితే చాలు. మీరు ధన్యురాండ్రవుతారు. మీ గృహములకు మరలి పొండి అనగా, గోకుల వల్లభా! చెంతకు చేరనీ అదర సుధారసపూరం మా చిగురు పెదవులపై చిలికించు విశాలమైన, ఒప్పిదమైన, విమల మైన నీ ఉరమును మా చను మొగ్గలపై గదించు. నీ కరకమలాలను మా కొప్పులపై ఉంచు. మీ నెమ్మోములపై పొలయించు నీ కొంగ్రొత్త పలుకు తేనియ మా చెవులలో ఒలికించు.

నీవు కరుణించి హత్తుకొనకుంటే ఎట్లా మనుగడ సాగించగలము. నీ అభయ హస్తాన్ని మా రొమ్ములపైన, తలల పైన ప్రీతితోనుంచు అని సుందరీమణులు పల్కిన దీన వచనాలు ఆకర్షించి శ్రీకృష్ణుడు నవ్వి వారితో రమించాడు. శ్రీ కృష్ణుడు పిరుదులు, భుజములు, స్తనాలు స్పృశించుటతో, నఖక్షతాలు ఉంచుటతో, ఆలింగనం సల్పుటతో, అధరామృతాలు ఆస్వాదించుటతో గోపికలను కరుణతో కామకేళిలో కరగించాడు.

ఆ గోపాంగనలు మదనకేళిలో సొక్కి సోలిపోయారు. ఆ పరమాత్మ అదృశ్యమైనాడు. తన్మయత్వంతో నేనే కృష్ణున్ని, నేనే మాధవుణ్ని అంటూ గోవిందుని గుణచేష్టితాలు అనుకరిస్తూ తిరుగసాగినారు. ఆ వాసుదేవుని అంగనలు వెదుకుటకు వెళ్ళినారు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**37. ఉ॥ నల్లనివాడు పద్మనయనంబులవాడు కృపారసంబుపైఁ**
**జల్లెడువాఁడు మౌళిపరిసర్పిత పింఛమువాఁడు నవ్వు రా**
**జిల్లెడు మోమువాఁడొకండు చెల్వల మానధనంబుఁదెచ్చెనో**
**మల్లియలార! మీ పొదల మాటున లేఁడు గదమ్మ చెప్పరే!**

శౌరిని ఈ వన మధ్యంలో పరికించారా? నెమలి పురిని తలలో ధరించిన కంజ నేత్రున్ని కదలించుకొని వచ్చి కరుణతో మాకు చూపండి. ఓ తులసీ! నీవు అతడు వచ్చిన మార్గం తెలిపి మాకు క్షేమం కలిగించు. ఓ ఆడు లేడి! నీకు పుణ్యముంటుంది శ్రీకృష్ణుని జాడ తెలుపు. ఓ భూదేవి! వరాహావతారం ధరించినప్పుడు నిన్ను కౌగిట చేర్చుకొన్నాడు. పూర్వ జన్మలలో నీవెట్టి నోములు నోచావో! ఆ గొల్ల జవరాండ్రు హరి నుద్దేశించి ఇలా అన్నారు.

లక్ష్మీవల్లభా! నెత్తమ్మివంటి నీ పాదాన్ని మాకుచాలమీద మోపి మాకు మన్మథుని కుసుమ శరాలవల్ల ప్రాప్తించిన బాధ పరిహరించు. మమ్ము స్వీకరించు ఈ రీతిగా భగవంతుని దర్శించి భవబంధాలనుంచి విముక్తి పొందిన భాగవతులలాగా నందనందనుని ఉజ్వల సుందరాకారం సందర్శించి ఆ గోపకామినులు విరహంవల్ల జనించిన తాప జ్వరం త్యజించిన వారై పరమానందభరితులైనారు.

బృందావనంలో గొల్లపడతులు తన చుట్టూ బలిసికొలువగా శ్రీకృష్ణుడు పరమాత్మవలె ప్రకాశించాడు. ప్రియునకు తమ మెత్తని పయట చెరగులచేత ఆసనం కల్పించారు. గొల్లముద్దియలు పయ్యెద కొంగులతో కల్పించిన శయ్యమీద ఆసీనుదయ్యాడు. ఓ తీవ బోదులారా! పశువులను ఫలాపేక్షతో కొలిచిన విధంగా కొలిచిన వారినే కొందరు కొలుస్తారు. స్వప్రయోజనం మాత్రమే కాంక్షించేవారు . స్వార్థం మీదనే కన్ను. కొందరు తమ్ము కొలవని వారినిగూడా కొలుస్తారు. ధర్మ కామాలు సిద్ధిస్తాయి. కొందరు కొలిచే ఉద్దేశం లేనందున తమ్ము కొలిచే వారినీ కొలవని వారినీ కూడా కొలవరు. ఉదర మాత్ర పూరణ పరాయణులు. నా యెడ మీకు అవిరతమైన ధ్యానం సమకూర్చడానికని కనుమరుగైనారు.

మీ మనస్సులను లగ్నం చేసి న్యాయమూ, ధర్మమూ, పాటించక మీ

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

తల్లిదండ్రులనూ, చుట్టాలనూ, పతులనూ, బిడ్డలనూ వదలి నాకడకు వచ్చారు. మీకు వియోగ వ్యధ కలిగించాను. నా చేసిన తప్పును మన్నించండి. నన్ను నిరంతరం మీరు స్మరించడం కోసమే. ఇలా చక్కగా పలికిన మాధవుని మాటలు విని విరహతాపాన్ని గోపకాంతలు ఒక్కసారిగా వదలి పెట్టినారు. గుణవంతుడైన కుమారునివల్ల కులం ప్రకాశించినట్లు వేణు విలాసంతో ఆ రాసలీల భాసించింది. కృష్ణునితో గూడి ఉల్లాసంగా ఆడినారు, పాడినారు.

రాజీవాక్షుడు గావించే రాసక్రీడను విను వీధిలో దేవవల్లభులు వారి భార్యలతో గూడి బారులు దీరి విమానాలెక్కి వీక్షించారు. చుక్కలతో గూడి చంద్రుడు ఆ నాట్యాన్ని చూస్తూ ఉండడంచేత రాత్రి ఆలస్యంగా గడిచింది. ఆ గోప వధువులలో ఒకతె అనంతుని హస్తాన్ని లాగి తన చనుదోయిపై నుంచుకుంది. ఒక ముద్దు గుమ్మచెంతకు జేరగా దాని స్తనాలపై క్రందుకొన్న స్వేదబిందువులను ప్రియుడు తన కొనగోట చిమ్మినాడు. ఒక పడతి పాటపాడి అలసిపోగా నాధుడు అధరామృత మిచ్చి ఆదరించినాడు. ఆ చెలువల కుచాలు చక్రవాకాలతో, కండ్లు మీనములతో బొడ్డు సుడులతో, తలవెండ్రుకలు నాచుతో సరిపోలడంవల్ల యమున చేతులు చాచిన విధంగా తరంగాలు ఎదురుగా వచ్చి వారిని తాకినాయి.

ఆ కాంతలు కుంభాలవంటి కుచాలతో అచ్యుతుని ఆలింగనం చేసుకోగా బాలభాస్కరునివలె ప్రకాశించాడు. గజరాజు ఆడు గజముల గుంపుతో క్రీడించే విధంగా ఆ కన్యారత్నములతో క్రీడించి వారిని సంతోషపెట్టినాడు. గోవిందుడు ఆశరత్కాలంలో అస్ఖలితేంద్రియుడై రమణులతో రమించాడు. అని చెప్పగా శుకయోగీంద్రునితో పరీక్షిన్మహారాజు ఇట్లా అన్నాడు.

**38. మ.కో.** **ధర్మకర్తయు ధర్మభర్తయు ధర్మమూర్తియు నైన స**
**త్కర్ముఁడీశుఁడు ధర్మశిక్షయు ధర్మరక్షయుఁ జేయఁగా**
**నర్మిలిన్ ధరమీఁదఁ బుట్టి పరాంగనాజనసంగ మే**
**ధర్మమంచుఁ దలంచి చేసె? సుదాత్తమానస! చెప్పుమా!**

(10–1103)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

శుకుడీవిధంగా అన్నాడు. రాజా! సర్వభక్షకుడైన అగ్ని సమస్తము భుజించికూడా దోషికాడు. చంద్రుడూ, ఇంద్రుడూ దోషయుక్తములైన కార్యాలు చేసినప్పటికినీ దోష ఫలాన్ని పొందరు.

**39.** కం॥ **ఈశ్వరుఁడు గానివాఁడు న**
**రేశ్వర పరకాంతఁ దలచిఁ యెట్లు బ్రదుకు? గౌ**
**రీశ్వరుడు దక్క నన్యుడు**
**విశ్వభయద విషము మ్రింగి వెలయంగలడే?** (10-1106)

తెల్లవారు జామున ఇష్టంలేకున్నా ఎట్లో కష్టంమీద గోపాంగనలు కృష్ణుని వదలి తధి ఇండ్లకు వెళ్ళినారు. అతని మాయచే భ్రాంతి వహించిన గోపాలురు గోపికలను కోపగించుకోలేదు. రాసక్రీడ సలిపిన సరణిని ఏ పురుషుడు అభివర్ణిస్తాడో, ఆకర్షిస్తాడో అతడు సమస్త మనస్తాపాల నుంచి విముక్తుడవుతాడు.

గొల్లపెద్దలు అంబికావనానికి వెళ్ళారు. ఒక మహాసర్పం దైవికంగా, నిద్రపోతున్న నందుని చుట్టి పట్టుకొని మ్రింగడానికి యత్నించింది. అతడు కృష్ణా! కృష్ణా నన్ను విడిపించు "అంటూ మొరపెట్టుకున్నాడు. శ్రీకృష్ణుడు విజృంభించి ఆ సర్పాన్ని కాలితో త్రొక్కి ఒక తన్ను తన్నాడు. వెంటనే అది పాము రూపు విడిచి విద్యాధర నాయక రూపందాల్చి శ్రీహరికి నమస్కరించింది. సర్పాకారం సంభవించడానికి కారణమేమిటి? సమాధానం చెప్పు. అనగా నేను విద్యాధరుణ్ణి నా పేరు సుదర్శనుడు. అంగిరసుని సంతతివారూ, వికారరూపం కలవారూ అయిన ఋషులను చూచి నేను నవ్వినాను. వారు ఓరీ! నీ సౌందర్యమదంతో మమ్ము గేలిచేశావు. కనుక పామువైపడి ఉండుమని నన్ను శపించారు. నేను వేడుకోగా విష్ణువు అవతరించి తన్ను తిని నీవు పన్నగ శరీరం విడిచి మనుపటి దేహం పొందగలవు" అని కృపానిధులు పలికినారు. విప్రశాపం వల్ల ఏర్పడిన వికృతాకారం తొలగిపోయింది. సుదర్శనుడు జనార్ధనుడికి నమస్కరించి దేవలోకానికి వెళ్ళిపోయినాడు. నంద మహారాజు పామునుంచి విముక్తుడయినాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ఒక వెన్నెల రాత్రి బలరాముడూ, శ్రీకృష్ణుడూ గోపసుందరులు తమ చుట్టూ పరివేష్టించి ఉండగా మధురగీతాలు ఆలపించినారు. ఆ సమయంలో కుబేరుని భటుడు శంఖచూడుడనే వాడు రామకృష్ణుల రక్షణలో ఉన్న గోపకాంతలను తనయోగబలంతో బలాత్కారంగా పట్టుకొని ఉత్తర దిశకు తీసుకుపోసాగడు. బలరామకృష్ణులు గుహ్యాకునితో తలపడినారు. ఓరి! యక్షుడా! పారిపోకు పారిపోకు అని వెంటబడి వాని శిరం తునిగి పడేట్లు పొడిచి శంఖచూడుని సంహరించి చూడామణిని దెచ్చి బలరామునికిచ్చి అన్నను సంతోషపెట్టాడు. విరహంతో గోపికలు తమలో తాము ఇలా అనుకోసాగారు.

ఓ చెలీ! ఎందుకు తెల్లవారిందే! రాత్రివేళ వస్తుందా? కమలనేత్రుడితో ఆనందించే అదృష్టం లభిస్తుందా? గోపకాంతలు ప్రియకాంతునికి మాపటివేళ ఎదురేగుతారు. ఒకనాడు వృషభాసురుడు మందగడగడలాడేటట్లు మహావేగంతో వచ్చిపడ్డాడు. అతడు కృష్ణున్ని రివ్వు రివ్వున వచ్చి ఎదుర్కొన్నాడు. శ్రీహరి దనుజుని కొమ్ములు పట్టినేలపై పడగూల్చి కాలితో త్రొక్కిపట్టాడు. అసురుడు ఉసురులు కోల్పోయాడు. ప్రజలకు ప్రమోదం కలిగింది. ఒకనాడు నారదుడు కంసునికడకు వచ్చి అతడితో శ్రీకృష్ణుడు దేవకీ గర్భసంభూతుడు, బలరాముడు రోహిణి కొడుకు అంటూ తెలియజెప్పాడు. వసుదేవుణ్ణి చంపడానికి కంసుడు ఉద్యుక్తుడయినాడు.

దేవకీ వసుదేవులను లోహపు సంకెళ్ళతో బంధించాడు. కేశి అనేవాణ్ణి పిలిచి గోకులానికి వెళ్ళి రామకృష్ణులను చంపి రమ్మని పంపించాడు. బలరామ కృష్ణులు అనే మదించిన గొల్లపిల్లలు ఇప్పుడు కంసుణ్ణి చంపుతామంటూ బీరాలు పలుకుతున్నారట. మీరీ వింతమాటలు విన్నారా! జెట్టిపోరు ఏర్పాటు చేయండి. చాణూర ముష్టికులారా! ఆ రామకృష్ణులను మట్టుపెట్టి నాకు ప్రీతిపాత్రులు కండి. కువలయాపీడ గజ రాజాన్ని అదిలించి వారి మీదికి డీకొలుపు అని కంసుడు యాదవులలో ఉత్తముడైన అక్రూరున్ని పిలిపించాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

క్రూరకృత్యాలకు జొరకుండా మనుగడ సాగించడం వల్ల అక్రూరుడు అనే సార్ధకనామం నీకు తగిపోయింది. నందవ్రజంలో గొల్లలైన రామకృష్ణులు నన్ను చంపడానికి ఆసక్తితో ఉద్యుక్తులవుతున్నారట. ఉపాయంతో వారిని తెచ్చి నాకు అప్పగించు. వేల్పులు నాకు భయపడి వేడుకోగా విష్ణువు యదువంశమందు వసుదేవునకు కృష్ణుడై జన్మించాడని ఒకమాట విన్నాను. ధనుర్యాగం చూడడానికి రండని వారిని పిలుచుకొని రావాలి. గజరాజుకు బలరామకృష్ణులను డీకొని చీల్చిచెండాడటానికి క్షణకాలం పట్టదు. ఒకవేళ అది వారిని మదించకపోతే అక్రూరా! విను చాణూరుడు, ముష్టికుడు పోరాటంలో ప్రాణాలు తోడి వారిని తెగటారుస్తారు.

ధనుర్యాగం అనే మిషతో శీఘ్రంగా నీవు వసుదేవ తనయులను ఇక్కడికి పిలుచుకొనిరా. అక్రూరుడు ఇలా అన్నాడు. రాజా నీవు ఆజ్ఞాపిస్తే వెళ్ళకుండా ఉండగలనా? నేను వెళ్ళి నీ విరోధి పుత్రులను ఇక్కడికి తీసుకువస్తాను. వెంటనే అక్రూరుడు వ్రేపల్లెకు బయలుదేరి వెళ్ళాడు. కేశి అనే రక్కసుడు కంసుని ప్రోత్సాహంతో నందుని మందలో ప్రవేశించి సంకటం కలిగించాడు. ఆ నిశాచరుడు యశోదాత్మజున్ని ఎదిరించాడు. హరి తన వామహస్తమును ఆ దైత్యుని దంతాలు పొడిపొడియై రాలిపోవునట్లు అవలీలగా వాని కడుపులోనికి చొప్పించాడు. ఆ దానవుని ప్రాణవాయువును నిరోధించాడు. పెనుబొబ్బలిడుతూ నేలపై కూలినాడు. అశ్వాసురని దేహం దోసపండు మాదిరి చీలిపోయింది.

నారదుడు వచ్చి నందనందుని సందర్శించి ఏకాంతంగా ఇట్లన్నాడు. ఓ ప్రభూ! ఇకముందు చాణూరుడు, ముష్టికుడు, గజుడు, కంసుడు, శంఖుడు, కాలయవనుడు, మురుడు, నరకుడు, పౌండ్రకుడు, శిశుపాలుడు, దంతవక్రుడు, సాల్వుడు, మొదలైనవారు నీచేతిలో మరణిస్తారు. దేవలోకం నుంచి పారిజాత వృక్షాన్ని పెకలించి తెస్తావు. నీవల్ల నృగునకు శాపవిముక్తి కలుగుతుంది. శమంతకమణిని స్వీకరిస్తావు. అర్జునునకు సారధివై పెక్కు అక్షౌహిణుల సైన్యాన్ని సంహరిస్తావు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

గోపబాలురు పశువులను మేపుతూ ఒక పర్వతం పొంత 'దాగుడు మూతలు' ఆడటం ఆరంభించారు. మయుడనే రాక్షసుని పెద్దకొడుకు వ్యోమాసురుడు గోపాలక రూపం ధరించాడు. కృష్ణుడు గట్టిగా పట్టుకోగానే వాడు రాక్షసాకారంతో ఉప్పొంగి మిడిసిపడినాడు. దానవుని నేలగూల్చి గోపాల బాలకులను వెంట బెట్టుకొని గొల్లపల్లెకు వెళ్ళినాడు. అక్రూరుడు ఆనాటి ప్రాతఃకాలాన నందగోకులానికి పయనమై వెళ్ళుతూ దారిలో ఇట్లనుకున్నాడు.

నేను పూర్వ జన్మలో నేనెట్టి తపస్సు చేసినానోగదా! కృష్ణుని వైరబుద్ధితో జయించడానికై పిలుచుకరమ్మని నిష్కారణ ప్రేమతో నన్ను పంపి కంసుడు నాకెంతో మేలు చేసినాడు. ఈ అక్రూరుడు ఆ కంసుని పంపుచే నన్ను హింసించడానికి వచ్చిన పరమ దుర్మార్గుడని శ్రీకృష్ణుడు నన్ను అనుమానిస్తాడో, అభిమానిస్తాడో, ఏలా మన్నిస్తాడో నాతో ఏ రీతిగా సంభాషిస్తాడో నా అదృష్టం ఎట్లా ఉన్నదో గదా! అక్రూరుడు అలా వెళ్ళి బృందావనమును ప్రవేశించాడు. బలరామకృష్ణుల భుజదండములనే ప్రాకారంతో పరిరక్షింపబడుతున్న ఆ వ్రేపల్లెలోనికి అక్రూరుడు ప్రవేశించాడు.

శ్రీకృష్ణ బలరాములను అక్రూరుడు సందర్శించి అక్రూరుడు ఆ రామకృష్ణుల పాదాలకు వినయంతో నమస్కరించాడు. శ్రీకృష్ణుడు అక్రూరుణ్ణి ఆలింగనం చేసుకొన్నాడు. అక్రూరుడు బలభద్రునకు ప్రణమిల్లినాడు. నందుడు ఆసీనుడైఉన్న అక్రూరుని ఆదరించి ఇలాఅన్నాడు. కృష్ణుడు అతనితో ఇలా అన్నాడు.

అక్రూరా! మా మామ కంసుడు నిర్భయంగా ఉన్నాడా? నన్ను కన్నారన్న సాకుతో కారాగారంలో నిర్భందింపబడిన దేవకీ వసుదేవులు ప్రాణాలతో బ్రతికి ఉన్నారా? నా తల్లిదండ్రులు నీతో ఏమైనా చెప్పినారా? నీవేమి కారణంగా ఇచ్చటికి వచ్చినావో తెలుపు అని కృష్ణుడు అడిగాడు. ధనుర్యాగమను మిషతో తన్ను పంపిన ప్రకారమును వినిపించాడు. అది విని రామకృష్ణులు పక్కున నవ్వినారు. శ్రీకృష్ణుడు ఇలా అన్నాడు.

రాజైన కంసుడు ధనుర్యాగం దర్శించడానికై పిలువ నంపినాడు. మనం

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

మధురానగరానికి వెళ్ళాలి అని ఆనతిచ్చాడు. అక్రూరుడు రామకృష్ణులను వెంటబెట్టుకొని మధురకు వెళతాడనే వార్త తెలియగానే గోప వనితలు కలత చెందినారు. తమలో తాము ఇలా విలపించారు.

**40.** ఉ॥ **మేటి గృహస్థు బ్రహ్మ యని మిక్కిలి నమ్మితి మమ్ము చూడనే**
**పాటియు లేదు మాకుఁ బరిపాలకుడైన సరోజనేత్రు నె**
**చ్చోట వసింపనీక యొకచోటికిఁబో విధియించి పిన్న బి**
**డ్డాటలు చేసెనీదుడుకు లక్కట! భారతికైనఁజెప్పరే** (10-1213)

కన్నయ్య 'నన్నీ గొల్లపడుచులు నమ్ముకొని ఉన్నారే అట్టి వారిని మదన బాణాలపాలు చేస్తే మిక్కుటమైన తాపంతో కుమిలిపోతారామో' అని అనుకోవటం లేదు. అక్రూరుడనే పేరు పెట్టుకొని మా హృదయేశ్వరుడైన యదు కిశోరుణ్ణి మా వద్ద నుండనీయక వేరుచేసి తీసుకొని వెళ్ళడానికై వచ్చాడు. నిజంగా ఈతడు క్రూరుడు.

శ్రీకృష్ణుడు మరునాటి సూర్యోదయ సమయాన గోపికా స్త్రీలకు మరల వస్తానని దూతికల ద్వారా చెప్పించి వారిని వెనుకకు మరలించాడు. గోపకులు వెంటనంటిరాగా అక్రూరుడుతోలే రథమెక్కి శ్రీకృష్ణుడు మధురకు అభిముఖంగా పయనించాడు.

శ్రీకృష్ణుడు అక్రూరునితో కలిసి యమునానదిని దర్శించాడు. అక్రూరుడు వారిద్దరికీ నమస్కరించి అనుజ్ఞ పుచ్చుకొని కాళిందీ నదిలో దిగి యథావిధిగా వేదమంత్రాలు జపిస్తూ స్నానం చేశాడు. అక్రూరుడు స్నానం చేస్తూ నదీజలాలలో బలరామకృష్ణులను సందర్శించాడు. వీరు ఇందాక రథంలో కూర్చున్నారు గదా. మరి ఈ యమునా జలమధ్యంలోకి ఎప్పుడు వచ్చినారు అనుకుంటూ లేచి వారిద్దరూ మళ్ళీ ఆ రథంలో ఉండడం చూచాడు.

**41.** శా॥ **కంటిన్ మున్ను రథంబుపై జలములోఁగంటిన్ దుదింగ్రమ్మఱం**
**గంటిందొంటి రథంబు మీఁద, నిదె యీ కల్యాణ చారిత్రులే**
**వెంటం దోఁచిరి రెండు దిక్కుల, మనోవిభ్రాంతియో? నీటిలో**
**నుం టాశ్చర్యము, చూతునంచు మఱియున్నూహించి మగ్నాంగుఁడై.**
(10-1229)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ఆదిశేషుణ్ని పానుపుగా చేసుకొన్న పురుషోత్తమున్ని అక్రూరుడు మ్రొక్కాడు. స్తోత్రం చేసినాడు. మత్స్యాకృతితో ప్రళయ సాగరమందు శత్రువగు సోమకు నెదిరించి సాధించి వేద ప్రపపంచాన్ని బ్రహ్మకు ప్రసాదించావు కదా! హయగ్రీవుడవై చక్రము చేబూని మధుకైటభులను చంపినావు గదా! కూర్మరూపంతో మందర గిరినెత్తావు కదా! వరాహ రూపం ధరించి భూమండలాన్ని లేవనెత్తి హిరణ్యాక్షున్ని చంపినావు గదా, నరసింహాకృతితో హిరణ్య కశిపుని సంహరింపలేదా!

నీవు వామన మూర్తివై బలిచక్రవర్తిని యాచింపలేదా? భార్గవ రాముడవై క్షత్రియ సమూహమును వధించలేదా? దశరథ రాముడవై జానకి కొరకు రావణుని తునుమాడలేదా? వాసుదేవాది రూపములను దాల్చి కూళలను శిక్షింపలేదా? నీవు ఇకపై కల్కి రూపము ధరించి పెంపుతో వెలుగొందవా? నీకు నమోవాకం, నీకు వందనం, నీకు ప్రణామం. అక్రూరునకు తన పూర్వరూపం చూపి భగవంతుడు అంతర్ధానమైపోయాడు. అక్రూరుడు నీటి నుండి వెలువడి ఆశ్చర్యపడుతూ వచ్చి రథాన్ని అధిరోహించాడు. అప్పుడు కృష్ణుడు అతనితో ఇలా అన్నాడు.

నీవు స్నానానికి వెళ్ళి చాలా సేపయింది. ఆకాశంలో, భూమిలో లేని వింతలేమైనా నదీ జలాలలో నీకు కన్పించాయా? ఇలా అడిగిన కృష్ణునితో అక్రూరుడు మహాత్మా! విచిత్రములన్నీ నీలోనే ఉన్నాయి. అక్రూరుడు సాయం సమయానికి మధురాపురి చేరేట్టుగా రథాన్ని నడిపినాడు. కృష్ణుడు వారిని కలుసుకుని అక్రూరుణ్ణి చూచి నీవు రధాన్ని తోలుకుని పట్టణానికి వెళ్ళు. మేము తర్వాత వస్తాము. అని చెప్పగా అతడు ఇట్లా అన్నాడు.

కృష్ణా! నీవు నా ఇంటికి విజయం చేయవలె, నీ బంటునైన నన్ను ఆ మాత్రం ఆదరింప కూడదా? అంటూ మరీ మరీ వేడుకుంటున్న అక్రూరునితో వెన్నుడిలా అన్నాడు. అక్రూరా! కంసుణ్ణి సంహరించిన తర్వాత నీ గృహం సందర్శించడానికి వస్తాను. ఇప్పుడు నీవు ఈ రధాన్ని తీసుకొని నగరానికి వెళ్ళు. అక్రూరుడు నగరంలోకి వెళ్ళి రామకృష్ణులు వచ్చారని కంసుడికి తెల్పి తన యింటికి

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

వెళ్ళాడు. కృష్ణుడల్లంతలో మధురను చూచాడు. పురమందలి అందకత్తెలు గోవిందున్ని సందర్శించడానికి ఉబలాటపడి శ్రీకృష్ణున్ని చూచారు.

**42.సీ॥ వీఁడటే రక్కసి విగత జీవఁగఁ జన్నుఁబాలు ద్రావిన మేటిబాలకుండు**
**వీఁడటే నందుని వెలదికి జగమెల్ల ముఖమందుఁ జూపిన ముద్దులాఁడు**
**వీఁడటే మందలో వెన్నలు దొంగిలి దర్పించి మెక్కిన దాఁపరీఁడు**
**వీఁడటే యలయించి వ్రేతల మానంబు సూఅలాడిన లోకసుందరుండు**

**తే॥ వీఁడు లేకున్నపుర మటవీస్థలంబు**
**వీనిఁ బొందని జన్మంబు విగత ఫలము**
**వీనిఁ బలుకని వచనంబు విహగ రుతము**
**వీనిఁ జూడని చూడ్కులు వృథలు వృథలు** (10-1250)

ఆ పట్టణ ప్రమదలు హరి రూపాన్ని హృదయములందు నిల్పుకున్నారు.

మధురాగరంలోని బ్రాహ్మణులు వసుదేవ కుమారులను ఉత్సాహంగా పూజించారు. చాకి వాన్ని చూచి శ్రీకృష్ణుడు ఇలా అన్నాడు. ఓ రజకకుల శిరోమణీ మావద్ద ధరించడానికి మంచి గుడ్డలు లేవు, ఉతికిన అందమైన బట్టలు మాకు ఇస్తే నీకు మేలు కలుగుతుంది అనగా ప్రభువుగారి వస్త్రాలు మీకివ్వాలా? ఓ గొల్ల పిల్లవాడా? కంసుని రాజ్యంలో నీకింత రాజసమా? అని రజకుడు పలుకగా గోపాలునికి కోపంవచ్చి ఆ చాకలివాన్ని తన ముంజేతితో తల ఊడిపడునట్లు కొట్టాడు. బలరాముడూ, శ్రీకృష్ణుడూ తనకు కావలసిన పుట్టములు కట్టుకొని కొన్ని గోపకులకిచ్చి ముందుకు సాగారు.

ఆ దారిలో ఒక చేనేత పనివాడు పలురంగులు కలిగి మెత్తనివైన వస్త్రాలను పరమ సంతోషంతో ఇచ్చాడు. ఆ చేనేత పనివాని పరిచర్యకు మిక్కిలి సంతుష్టుడై వానికి ఐశ్వర్యాదులను అనుగ్రహించి ప్రసాదించాడు. అనంతరం పూలదండలు కట్టే సుదాముని ఇంటికి వెళ్ళినారు. అతడు రామకృష్ణులకు అతని వెంటవచ్చిన వారికి తాంబూలములు, పూలు, గంధములు ఇచ్చి ఈరీతిగా అన్నాడు. మీరాక వల్ల మా వంశం పవిత్రమయింది. నేను ఏ ఏ పనులు చేయాలి సెలవివ్వండి,

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

అని పలికి పూలమాలలను సమర్పించాడు. వారునూ సుదాముడిచ్చిన దండలతో అలంకరించుకొని నీవు కోరిన వరమిస్తాము అని పలుకగా అతడు శ్రీకృష్ణునితో ఇలా అన్నాడు.

**43. కం॥ నీ పాదకమలసేవయు, నీ పాదార్చకులతోడి నెయ్యమును నితాం**
**తాపార భూతదయమును, దాపసమందార! నాకు దయచేయఁగదే**
(10–1270)

ఇలా వేడుకొనగా శ్రీకృష్ణుడు సుధామునికి బలము, ఆయుస్సు తేజము, యశము, సిరి సంపదలు కరుణించి ముందుకు సాగిపోయాడు. ఆ దారిలో మైపూతలుంచిన పాత్రపట్టుకొని వస్తున్న కుబ్జను చూచాడు. ఓ పద్మాక్షి! ఈ లేపనములు అన్నీ మాకివ్వు ఆలా చేస్తే నీవు చక్కగా ప్రకాశిస్తావు అని ముకుందుడు పలుకగా 'త్రివక్ర' అని అంటారు నన్ను. నేను కంసుడిదాసిని. మైపూతలు చేయడమే నానేర్చిన విద్య, అని ప్రేమతో వారికి మైపూతలు ఇచ్చింది.

కుబ్జ యిచ్చిన లేపనములన్నింటినీ వెన్నుడు తన ఒంటినిండా పూసుకొని ప్రసన్నుడైనాడు. దాని మీగాళ్ళ మీద తన అడుగులుంచి త్రొక్కి పట్టినాడు. కుబ్జ చక్కని చుక్కయై కమలాక్షుని వైపు కాంక్షతో చూచింది, కాముకురాలైన కుబ్జ చెదిరిన హృదయముతో పద్మనాభుని పయిపుట్టము చెరగు పట్టుకొని లాగింది. ఓ చంద్రముఖీ! నా వచ్చిన పని సాధించిన తర్వాత నీ గృహానికి వస్తాను. ఇప్పుడు కోపించకు అని ఆమెను సాగనంపి ధనుశ్శాలకు వెళ్ళినాడు.

దేవేంద్రుని ధనుస్సువలె దుర్భరమైన ఆవింటినతడు వీక్షించాడు. శ్రీకృష్ణుడు తన చుట్టాలు మెచ్చుగా ఎడమచేతితో ధనస్సును పైకెత్తినాడు. దానిని రెండుగా విరిచి వేసాడు. అప్పుడు ఆ చాపరక్షకులు కృష్ణుని మీదికి వచ్చారు. వారినంతా మట్టుపెట్టాడు. బలరామకృష్ణులు మదురానగరంలో ఆలా విహారం చేసి తమ విడుదలకు వెళ్ళి పోయారు.

కంసుడు తన పట్టణానికి బలరామకృష్ణులు రావటమూ తన అనుచరులను వధించటమూ, పెను ధనుస్సును విరిచివేయటమూ విన్నాడు. అతనికి నిద్రపట్టలేదు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**44.సీ॥ కర్ణరంధ్రములుచేఁ గప్పిన లోపలి, ప్రాణఘోషము వినబడక డిందెఁ**
**దోయాదికములందుఁ దొంగి చూచినయంతఁ, దల గానరాదయ్యెఁదనువు మీఁదఁ**
**గరశాఖ నాసికాగ్రంబుపై నిడి చూడ, గ్రహతారకలు రెండుగా నగపడె**
**వెలుఁగున నిలుచుండి వీక్షింపఁగా మేనినీడ సరంధ్రమై నేలఁదోఁచె**

**ఆ॥ నడుగుజాడ దృష్టమౌట లే దయ్యెను**
**దరువులెల్ల హేమతరువు లగుచు**
**మెఱయుచుండెఁ గాలమృత్యువు దగ్గఱ**
**బుద్ధియెల్లఁ గలిగె భోజనపతికి** (10–1300)

విషం మ్రింగినట్లు, చనిపోయినవారిని కౌగిలించుకొన్నట్లు, దిసమొలతో ఉన్నట్లు, తలపై నూనె పడినట్లు, గాడిద పై నెక్కినట్లు కంసుడు కలగన్నాడు. ఆలా భీతితో నిదురపోక ఆరేయి ఏలాగో గడిచిపోయింది. ఆనాటి సూర్యోదయం బలరామకృష్ణులు జెట్టీలు భేరీనినాదాలు విని మల్లరంగం చూడడానికి ఉబలాట పడ్డారు. అక్కడ కువలయా పీడమనే కుంజరాన్ని చూచారు. మావటివాడు కంసప్రేరేపితుడై శ్రీకృష్ణునిపైకి ఏనుగును తోలాడు. శ్రీకృష్ణుడు ఒక్క ఎగురు ఎగిరి ఆ ఏనుగు వాలాన్ని చేతితో ఒడిసి పట్టుకున్నాడు. వందమూరల దూరానికి దానిని గిరిగిర త్రిప్పి విసరివేశాడు. ఆ మత్తకరీంద్రమును దంతాలు ఊడబెరికి, బాది ప్రాణాలు తీసివేశాడు. ఆ రామకృష్ణులు ఏనుగుదంతాలు తమ మూపులపై మెరుస్తుండగా కంసుడు నొచ్చిన మనస్సుతో మిక్కిలి భయపడినాడు.

అప్పుడు చాణూరుడు రామకృష్ణులతో మన పరాక్రమాలు కొంత ప్రదర్శిచడం సముచితం అన్నాడు. కృష్ణుడు చాణూరునితో నీతో నేను ముష్టికునితో మా అన్న బలరాముడు పోరాటానికి పూనుకొందాము. భూతలమునకు ప్రభువైన కంసునకు ప్రీతి కలిగిస్తాము అన్నాడు. అపుడు ఓ గొల్లపిల్లవాడా! ఈ భూమండలములో ఎక్కడాగాని ఓడిపోయినా లంగోటాక్రింద దూరని జెట్టులే లేరు సుమా! నాతో యుద్ధం చేయడం నీతరం కాదు, తొలగిపో అదీకాక నీవు ఆదినారాయణడను అంటావా? అలా అయితే విను.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

చాణూరుడు గగనమండలం నిండేటట్లు భుజాస్ఫాలనం చేశాడు. కృష్ణుడు చాణూరుడు రౌద్రంతో ఒకరి నొకరు పిడికిళ్ళతో గ్రుద్దుకొన్నారు. చాణూరుడు మదజలధారల చారికలతో నిండిన మదపు టేనుగువలె మాధవుని పాదాన్ని తన పాదంతో, చేతిని తన చేతితో పెనవేసిపట్టుకొని నేర్పుతో మల్లరంగంలో తిరుగుతూ అటూ ఇటూ కుదించి వేశాడు. ఆలానే బలరాముడు ముష్టికుడు పోరాటం సాగించారు. చాణూరుణ్ణి కృష్ణుడు చొచ్చుకొని పోయి చేతులు పట్టుకొని గిరగిర త్రిప్పి నేలపై కొట్టినాడు. చాణూరుడు పుడమిమీదపడి ప్రాణాలు విడిచాడు. బలరాముడు త్రిప్పి త్రిప్పి పడవేయగా ముష్టికుని నోటినుంచి నెత్తురు వరదలై పారింది. ముష్టికుణ్ణి బలభద్రుడు పిడికిలితో పడబొడిచినాడు. గొల్లల రాజైన నందనులను ప్రీతితో పొగడినారు. కంసుడు మాత్రం మచ్చరంతో వారిని మెచ్చుకోలేదు.

కంసుడు తన మంత్రులను చూచి ఈ విధంగా అన్నాడు. ఈ గోపబాలకులను పట్టణ ద్వారం దాటి వెళ్ళేటట్లు త్రోసివేయండి. ఈ గొల్లలను ముట్టడించండి. క్రూరుడైన నందుని బంధించండి. లోకానికి వెల్లడి అయ్యేటట్లు ఇప్పుడే వసుదేవుని చంపివేయండి. ఉగ్రసేనుని రక్షించవద్దు. వీడు నాకు తండ్రికాడు. సకల విధాలా శత్రువునకు ఇష్టమైనవాడు. ఈ విధంగా కంసుడు పలుకుతుండగా శ్రీకృష్ణుడు కంసుని సంహరించపతలచినవాడై యుద్దోత్సాహంతో దూకినాడు. కంసుడు వెంటనే ఖడ్గాన్ని ధరించి ఎదిరించాడు. యధువల్లభుడు మల్లరంగ స్థలం మీదికి పడద్రోసినాడు. కంసుడు జనులు అబ్బురపడుతుండగా అక్కడికక్కడే మరణించాడు. కంసుడు శ్రీకృష్ణుని ద్వేషబుద్ధితోనే దోష బుద్ధితోనే చూచాడు. అయినప్పటికీ అతడు భగవంతునే పొంది ఉత్తమగతి అందుకొన్నాడు.

కంసుని తోబుట్టువులు న్యగ్రోదుడు, గహ్వుడూ కృష్ణుని మీదికి విజృంభించారు. బలభద్రుడు ఒక్కొక్కరిని చెండాడి యముని సన్నిధికి పంపినాడు. ఆ సమయంలోనే నారదమహర్షి కృష్ణా! అని పాటలు పాడుతూ నాట్యం చేశాడు. బ్రహ్మ ఈశ్వరుడు మున్నగు వేల్పులు పూలజల్లులు కురియిస్తూ శ్రీకృష్ణుని స్తోత్రం

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

చేశారు. ఏడుస్తున్న రాచయిల్లాండ్రను ఓదార్చి లోకేశ్వరుడైన శ్రీకృష్ణుడు కంసుడు మొదలైన వారికి పారలౌకిక క్రియలు సల్పేందుకు ఆదేశించాడు. దేవకీ వసుదేవులను చెఱ విడిపించి బలరామునితో గూడివారికి నమస్కారాలు చేశాడు.

తల్లిదండ్రులైన దేవకివసుదేవులు తమ కుమారులను చూచారు. శ్రీకృష్ణుడు అన్న బలభద్రునితో గూడి నవాడై వినయ వినమ్రుడై యిట్లన్నాడు. ఏ మానవుడు తల్లిదండ్రులనూ, వయోవృద్ధులనూ, చిన్నబిడ్డలనూ, గురువులనూ, బ్రాహ్మణులనూ, సాధువులనూ, ఇల్లాలు మొదలైనవారిని సమర్థుడై ఉండి కూడా పోషింపక దీనాలాపాలాడుతాడో అట్టివాడు ఈ భూమిపై బ్రతికియూ చచ్చినవాడే. ఆ మాటలకు దేవకీ వసుదేవులు పుత్రులను కన్నీళ్ళతో వారి శిరస్సులను తడిపారు. శ్రీకృష్ణుడు తన తల్లికి తండ్రిగారైన ఉగ్రసేనుని తిలకించి ఇలా అన్నాడు. ఉగ్రసేనున్ని రాజు గావించాడు.

ఒకనాడు గోవిందుడు బలరామునితో కలిసి నందుని వద్దకు వెళ్ళి యిట్లన్నాడు. జనకా! మేము తండ్రిని చూడలేదు. తల్లిని చూడలేదు. యశోదాదేవి నీవూ మా తల్లిదండ్రులని భావిస్తూ ఉంటిమి. మదురానగరంలో ఉన్న చుట్టాలందరికీ మేలు కలిగించి అక్కడికి వ్రేపల్లెకు వస్తాము. అనగా నందుడు అనురాగంతో కన్నీళ్ళతో నిండిన కన్నులు గలవాడై గొల్ల పెద్దలతో కలిసి వ్రేపల్లెకు వెళ్ళిపోయాడు.

చంద్రవంశజులలో అగ్రగణ్యులై అలరారుతున్న బలరామ కృష్ణులు బ్రాహ్మణోత్తముల ముఖ కమలాల నుండి ఉపనయన మంత్రోపదేశములను గ్రహించినవారై క్షత్రియత్వం అందుకున్నారు. బ్రహ్మచర్య వ్రతాన్ని అవలంబించిన బలరామకృష్ణులు గురుకులవాసం చేరి గురువుల ఉపదేశం శ్రద్ధతో ఆలకించితే తప్ప విద్యావంతులు కాలేమని భావించి ఆచార్యున్ని అన్వేషించుతూ వెళ్ళి కాశిపట్టణం చేరుకొన్నారు. అవంతీ పట్టణ వాస్తవ్యుడు సాందీపని అనే పండితోత్తముని సముచితరీతి సందర్శించారు. సాందీపని సంతోషిత స్వాంతుడై రామకృష్ణులకు నాలుగు వేదములు, శిక్ష వ్యాకరణము, చందము, నిరుక్తము, జ్యోతిషము, కల్పము, అను ఆరు వేదాంగములు, ధనుర్వేదము, తంత్రము, మనువు

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

మున్నగు వారిచే చెప్పబడిన ధర్మశాస్త్రాలు, న్యాయశాస్త్రం, తర్క శాస్త్రం, రాజనీతి మొదలైన వాటిని తేటతెల్లంగా బోధించినాడు. ఆరవైనాలుగు కళలనూ అరవై నాలుగు రోజులలో చక్కగా నేర్చుకున్నారు.

**45. కం॥ గురువులకు నెల్ల గురులై**
**గురులఘు భావములు లేక కొమరుండు జగ**
**ద్గురులు త్రిలోకహితార్థము**
**గురుశిష్య న్యాయలీలఁ గొలిచిరి వేడ్కన్** (10-1412)

కృతార్థులైన శిష్యులను చూచి సాందీపని రామకృష్ణులతో ఇట్లన్నాడు.

మా కుమారుడు మునుపు సముద్రంలో ప్రభాసమనే ఘట్టాన స్నానం చేస్తూ నీటిలో మునిగిపోయాడు. గురుదక్షిణగా మా కుమారున్ని తెచ్చి ఇవ్వండి. ఇది మీ కర్తవ్యంగా గుర్తించండి. సాందీపని పలుకులు విని రామకృష్ణులు గురువుగారి కోరిక తీర్చడం కోసం సముద్రుని సమీపానికి వెళ్ళి కోపంతో ఇలా అన్నారు. మంచి బుద్ధితో మా గురువుగారి కుమారుని మాకు తెచ్చి ఇవ్వు అనగా సాగరు డిట్లన్నాడు. ఒకనాడు ప్రభాస తీర్థంలో బ్రాహ్మణ బాలుడు స్నానం చేస్తుండగా తరంగ మొకటి పైకెగసి అతన్ని లోనికి గొంపోయింది. ఆ భూసుర కుమారున్ని పంచజనుడనే దైత్యుడు మ్రింగివేశాడు అంటూ సముద్రుడు రాక్షసుడుండే చోటును రామకృష్ణులకు తెలిపినాడు.

శ్రీకృష్ణుడు సాగర జలంలో ప్రవేశించి పంచజనుని పడగూల్చినా, అతని కడుపులో విప్రకుమారుడు కనిపించలేదు. అప్పుడు పంచజనుని శరీరం నుండి జనించిన 'పాంచజన్య'మనే గొప్ప శంఖాన్ని తీసుకున్నాడు. కృష్ణుడు బలభద్రునితో కలిసి యముని పట్టణానికి వెళ్ళాడు. యమధర్మరాజు ఈ బలరామకృష్ణులు నరులుగా అవతరించిన నారాయణునిగా గ్రహించాడు. యమధర్మరాజా! గురుపుత్రునిలో తప్పు కలుగబట్టి దండించటానికై తెప్పించుకున్నావు. అతన్ని ఇప్పుడు మాకప్పగించు మాకతడు కావాలి. అనగా ఆ మాటలు విని యమధర్మరాజు 'ఇదిగో వీడే' వీనిని తీసుకుపోండి, అని భక్తితో గురుపుత్రుని ఇచ్చివేశాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

యమున్ని వీడ్కొని గురు కుమారున్ని తోడ్కొని బయలుదేరి వెళ్ళినాడు. పుత్రున్ని తెచ్చి సాందీపని కిచ్చి రామకృష్ణులు 'ఇంకా ఏమి చెయ్యవలెనో సెలవివ్వండి' అని అడిగారు. యమ సదనానికి వెళ్ళి వచ్చిన పిల్లవానిని తెచ్చియిచ్చి మాకు మేలు కలిగించారు. మీ కీర్తి లోకాలలో విస్తరిల్లుగాక. నేను ధన్యుడనయ్యాను. అని సాందీపని వారిని సేవించాడు. గురువు దగ్గర సెలవు పుచ్చుకొని మధురా నగరానికి వెళ్ళగా ప్రజలు సంతోషించారు.

శ్రీకృష్ణుడు ఉద్ధవున్ని పిలిచి అతనితో కృష్ణుడిలా అన్నాడు. గోపికలు నామీది వ్యామోహంతో ఎంతగా దుఃఖపడుతున్నారో బృందావనానికి వస్తాను అని కృష్ణుడు వార్త పంపినాడని నీవు రహస్యంగా గోపికలతో చెప్పు. అనగా ఉద్ధవుడు గోకులం చేరినందున మందిరంలో ప్రవేశించాడు. నందుడు ఆనందంతో ఆ పుణ్యాత్ముని ఆలింగనం చేసుకొన్నాడు. ఉద్ధవా! వసుదేవునకు క్షేమమేకదా! అనగా యశోదానందులతో ఉద్ధవుడిట్లన్నాడు. మీరు ధైర్యంగా ఉండండి. కమలాక్షుడు త్వరలోనే వస్తాడు. ఉద్ధవుడు వేకువనే పెరుగు చిలికే చప్పుళ్ళు విని నిద్రలేచాడు.

## 8. భ్రమర గీతము:

గోపకాంతలు ఉద్ధవుడితో ఇలా అన్నారు. మేము నిన్నెరుగుదుము నీవు శ్రీకృష్ణునికి నెచ్చెలివి. ఒక గోపిక శ్రీకృష్ణచరణ ధ్యానపరవశురాలైంది. ఒక గండు తుమ్మెదను చూచింది. ఆ గోపిక తన్ను వేడుకొనుటకై ప్రియుడు పంపిన దూతగా కల్పించుకొని ఉద్ధవునికి అన్యాపదేశంగా తాకునట్లు ఆ భ్రమరంతో ఇట్లనింది.

**45. మ॥ ఒక పువ్వందలి తేనెద్రావి మధుపా! యుత్సాహివై నీవు వే**
**ఱొకటిం బొందెడుభంగి మ మ్మధరపీయూషంబునం దేల్చి మా**
**యకలంకోజ్జ్వలయౌవనంబుఁ గొని యన్యాసక్తుఁడయ్యెన్ విభుం**
**డకటా! యాతనికెట్లుదక్కె సిరి మిథ్యాకీర్తి నమ్మెంజుమీ!**(10–1457)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**47. శా॥ భృంగా! కృష్ణుడు మంచివాడనుచు సంప్రీతిం బ్రశంసించెఁ; దీ**
**సంగీతంబున నేమొ పొక్కుదుమె? తచ్చారిత్రముల్ వింతలే?**
**యంగీకారము గావు మాకుఁ బురకాంతాగ్ర ప్రదేశంబులన్**
**సంగీతం బొనరింపు వా రిడిదు రోజ న్నీకు నిష్టార్థముల్**(10–1458)

ఓషట్పదా! చుట్టాలనూ, సుతులనూ, భర్తలనూ, అన్నదమ్ములనూ తల్లిదండ్రులనూ కామాంధత్వంచే విడనాడి తన్నే శరణు జొచ్చినాము. ఇట్టి మమ్ము విరహ సాగరమున త్రోసివైచి ఈ రీతి మావంక చేర రాకుండట న్యాయం కాదని ఏలికయైన శ్రీకృష్ణునకు పాదప్రణామంచేసి గట్టిగా నొక్కిచెప్పు, అప్పుడు ఉద్దవుడు గోపికలారా! శ్రీకృష్ణుడు నన్ను మీకడకు కార్యార్థంగా పంపేటప్పుడు నాతో చెప్పిన మాట మీకు వివరిస్తాను సావధానంగా ఆలకించండి.

**48. ఆ॥ సాంఖ్య యోగ నిగమ సత్య తపో దమ**
**ములు మనో నిరోధములు గడవలఁ**
**గాఁగ నుండు జలధి కడవలగాఁగల**
**నదుల భంగి నళిన నయనలార!** (10–1472)

మీరెల్లప్పుడు నన్నే స్మరిస్తూ ఉండాలి అని మీకు దూరంలో ఉన్నాను. నిరంతర ధ్యాన పారంగతలై మీరు నన్నే పొందగలరు. ఇలా శ్రీకృష్ణలీలలు వర్ణిస్తూ ఉద్దవుడు కొన్ని మాసాలు వ్రేపల్లెలో గడిపినాడు. నందాది యదుపుంగవులను వీడ్కొని రథంపైనెక్కి మధురకు బయలుదేరి వెళ్ళాడు.

## శుకుడు మళ్ళీ పరీక్షిత్తుతో ఇలా అన్నాడు :

శ్రీకృష్ణుడు కుబ్జలతాంగిని తృప్తి నొందింపదలచి ఆ వాల్గంటి ఇంటికి వెళ్ళాడు. మన్మథ తాపంతో కుబ్జ శ్రీకృష్ణుని సంగమింపదలచింది శ్రీకృష్ణుడు శృంగార రసంతో కుబ్జపై క్రుమ్మరిస్తూ సెజ్జమీదికి తార్చినాడు. ఆ సైరంధ్రిని మన్మథ సౌఖ్యాలలో ఓలలాడించి తృప్తిపరచాడు. కొన్నాళ్ళు మన్మథ లీలలలో తేల్చుమని వాంచించింది.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ఆమె కోరుకున్న వరం అనుగ్రహించాడు. శ్రీకృష్ణుడు ఉద్ధవునితో కుబ్జ గృహంనుంచి బయలుదేరినాడు. కుబ్జ శ్రీకృష్ణుని సందర్శించి మోక్షపదవి నడుగక తుచ్ఛమైన విషయ సుఖం అపేక్షించింది. కృష్ణుడు హస్తినాపురికి అక్రూరుని పంపనెంచినవాడై బలరామునితో ఉద్ధవునితో గూడి అతని ఇంటికి వెళ్ళినాడు.

అక్రూరునితో కృష్ణుడిలా అన్నాడు. ధృతరాష్ట్రుని ఆజ్ఞచే దుర్యోధనాదులైన తన కొడుకుల యందలి వ్యామోహంతో కురు పాండవులయందు సమబుద్ధి గల్గి మెలగుటలేదు. నీవు హస్తినలో వారిని చూడ బొమ్ము అని వచించిన అక్రూరుడు హిస్తనాపురానికి పోయాడు. కుంతీదేవి అక్రూరునితో ఇట్లా అన్నది. నేను కౌరవుల నడుమ తోడేళ్ళ గుంపులో ఆడుజింక ఉన్న విధంగా ఉన్నాను, కుంతీదేవికి అక్రూరుడు ఇంపైన మాటలతో దుఃఖశాంతి చేశాడు.

ధృతరాష్ట్రుని వద్దకు వెళ్ళి అక్రూరుడిట్లన్నాడు. రాజా! పాండు భూపతి మరణానంతరం నీవు పుడిమి దర్మబుద్ధితో పరిపాలిస్తూ పాండు కుమారులను నీ కుమారులను సమబుద్ధితో మెలగుట నీకు మంచిది, జ్ఞాన నేత్రుడవై సంశయము మాని పాండవులకు వారి భూభాగం ఇచ్చివేయి అని అక్రూరుడు పలుకగా ధృతరాష్ట్రుడిట్లన్నాడు. అమృతమును పొందియు ఆనందించని మరణ శీలియగు మనుజునివలె నేనును ఆనందమొందలేను. పరమేశ్వరుని సంకల్పము నెవడు తప్పించగలడు. ఆ కృష్ణునకు వందనము లర్పిస్తున్నాను. ఆ మహామహుని దివ్య చిత్తమున నెట్లున్నదో అట్లే జరుగగలదు అని వీడ్కొలిపినాడు. అక్రూరుడు మధురకు చేరి ధృతరాష్ట్రుని చందమంతయూ కృష్ణబలరాముల కెరిగించినాడు.

**జరాసంధుడు, కాలయవనుడు - ముచికుందుడు.**

కంసుని భార్యలైన అస్తి, ప్రాస్తి అనేవారు విధవలై తమ తండ్రియైన జరాసుంధుని దగ్గరకు వెళ్ళారు. తండ్రీ! యాదవులు మిక్కిలి గర్వించి మధురా పట్టణాన్ని ముట్టడించారు. కంసుణ్ణి వధించారు. మాకు కృష్ణునివల్ల వైధవ్యం ప్రాప్తించింది. జరాసంధుడు ఇరువదిమూడు అక్షౌహిణుల సైన్యంతో మధురపైకి దాడికి వెళ్ళాడు. జరాసంధుని సైనిక శిబిరాలను చూచి శ్రీహరి తన మనస్సులో ఇట్లాలోచించాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

శ్రీకృష్ణుడు శాత్రవ సైన్యమునకు భయము కల్గించునదియు ధన్యమైనదియు అగు పాంచజన్యమును పూరించాడు. జరాసంధుడు అప్పుడిట్లన్నాడు.

**49. మ॥ తరుణిం జంపుటయో బకుం గెడపుటో ధాత్రీజముల్ గూల్చుటో**
**ఖరముం ద్రుంచుటయో ఫణిం బఱపుటో గాలిన్ నిరోధించుటో**
**గిరిహస్తంబునఁ దాల్చుటో లయమహాగ్నిస్ఫార దూర్వార దు**
**ర్భర బాణాహతి నెట్లు నిల్చెదవు సప్రాణుండవై గోపకా!**(10–1544)

సేనా సముద్రం నిన్ను ముంచివేస్తుంది. నీవు పిల్లవాడవు. బలరాముని పంపు. మమ్ముగెలవడం నీతరం కాదు అనగా జరాసంధా ఆత్మస్తుతి చాలించు అనగా వెంటనే కృష్ణ జరాసంధుల సేనలు పౌరుషంతో పోరాడసాగినాయి. ఒక దశలో యాదవవీరులు భీతి చెందారు. బలరాముడు జరాసంధుని ముందుకురికి పట్టుకొన్నాడు. చక్రాయుధుడు బావికార్యం తలపోసి జరాసంధ వధ మాన్పి యాగధునితో ఇట్లన్నాడు. పొమ్ము నీ సేనలను కూర్చుకొని మనోవ్యధ తొలగునట్లు మరల రమ్ము. ఆలా చేయడం మంచిది అనగా జరాసంధుడు మొగమెత్తుకోలేక మరలిపోయాడు. ఇలా బలరామకృష్ణులు విజయం చేయగా పూలూ, సేనలూ చల్లినారు.

కాని, జరాసంధుడు పెనుమచ్చరంతో భూవలయంలోని దుష్ట రాజులందరినీ చేర్చుకొని పదిహేడుసారులు పదిహేడు అక్షౌహిణుల సేనతో మధురపై దండెత్తినాడు. పదినెనిమిదవ పర్యాయం కదన రంగానికి సిద్ధపడి కదలివస్తుండగా కలహ విద్యలో ఆరితేరిన నారదుడు కాలయవనుడి దగ్గరకు వెళ్ళి ఇట్లన్నాడు. యాదవులలో ఒకడు బలాధిక్యంతో పుడమిపై తేజరిల్లుతూ జరాసంధుడు మున్నగువారిని తొలగగొట్టినాడు. అని శ్రీకృష్ణుని లక్షణాలు చెప్పగా విని లెక్కచేయక కాలయవనుడిట్లన్నాడు. యాదవుడనగా నెంతవాడు? అతణ్ణి బూదిగావిస్తాను అని నారదునితో వీరోక్తులాడి కాలయవనుడు మూడుకోట్ల మ్లేచ్ఛవీరులను కూర్చుకొని వేవేగ దాడికి వెడలి మధురానగరాన్ని ముట్టడించాడు. అది చూచి బలరామునితో శ్రీకృష్ణుడిలా అన్నాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

కాలయవనుడు, జరాసంధుడు మిక్కిలి బలవంతులు. వారు పురం రెండు వైపుల జేరిపోరాడుతారు. జరాసంధుడు క్రూరకర్ముడు. విషమ ప్రదేశంలో ఒక దుర్గం నిర్మించి అందులో మనవారినందరినీ ఉంచాలి అని ఆలోచించి శ్రీకృష్ణుడు సముద్రున్ని అడిగి సాగర మధ్యంలో పండ్రెండు ఆమడల పొడవు, అంతే వెడల్పుగల ఒక దుర్గమ ప్రదేశాన్ని సంపాదించాడు. దాని మధ్య అందరికీ అచ్చెరువు కలిగించే విధంగా ఒక పట్టణం నిర్మించమని దేవశిల్పి అయిన విశ్వకర్మను ఆజ్ఞాపించాడు.

విశ్వకర్మ సముద్ర మధ్యంలో ఒక పురం నిర్మించాడు. అదే ద్వారకాపురి. ఆ పట్టణంలో నివసించే శ్రీహరికి పారిజాత వృక్షమూ 'సుధర్మ' అనే దేవ సభనూ దేవేంద్రుడిచ్చాడు. గుఱ్ఱాలను వరుణుడిచ్చాడు. మత్స్యం, కూర్మం, పద్మం, మహాపద్మం, శంఖం, ముకుందం, కచ్ఛపం, నీలం అనే పేర్లుగల ఎనిమిది నిధులను కుబేరుడు ఇచ్చాడు. ద్వారకా నగరానికి శ్రీకృష్ణుడు తన యోగమహిమ చేత మధురానగర ప్రజలందరినీ చేర్చి బలభద్రునకు తెలిపినాడు. మాధవుడు ఆయుధాలు లేకుండా వస్తుండటం కాలయవనుడు చూచాడు.

శ్రీకృష్ణుని కాలయవనుడు చూచి తనలో ఇలా అనుకున్నాడు. లోకరక్షకుడైన పట్టుకోవడానికి ఆశ్వాన్ని కదిలించి సమీపించాడు. ఆ కమలనయనునితో ఇట్లన్నాడు. నీవు నీటిలో ప్రవేశించినా భూమి క్రింద దూరినా, కొండపైకెక్కినా, బలి సమీపాన చేరినా, వికార రూపం గైకొన్ననూ, సాగరాన్ని దాటిననూ, బ్రాహ్మణుని యొక్కయూ, (పరశురామ) హాలికుని యొక్కయు (బలరామ) అశ్వాటుని యొక్కయు (కల్క్యావతారం) రూపం దాల్చినా నేడు నిన్ను పట్టుకుంటాను అని వెన్నుని వెంబడించాడు. శ్రీకృష్ణుడు వాని మాటలు లెక్కపెట్టక 'రమ్ము, రమ్ము' అని పలికినాడు. కాలయవనున్ని ముప్పుతిప్పలు పెట్టాడు.

యదుశ్రేష్ఠుని అడుగులజాడ ననుసరించి కాలయవనుడు తానుకూడా ఆ పర్వత గుహలో ప్రవేశించాడు. నిద్రలో మునిగి గురకపెడుతున్న ఒక మహా పురుషుణ్ణి చూచి అతడే శ్రీకృష్ణుడని తలచాడు. నిద్రపోతున్న పురుషుణ్ణి తన్నినాడు. ఆ కాలిదెబ్బకు పర్వత గుహ మారు మ్రోగింది. ఆవేశంతో ఆగ్రహంతో

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

కాలయవనున్ని అలవోకగా బూదిగావించాడు. ఒక్కక్షణంలో భస్మమైపోయాడు అని చెప్పగా పరీక్షిత్తు ఓ మునీంద్రా! ఆ పురుషుడెవరు? కాలయవనున్ని ఎలా కాల్చి వేయగలిగినాడు? ఈ విషయమంతా నాకు విపులంగా వివరించు అనగా శుకుడిట్లన్నాడు.

ఆ పురుషుడు ఇక్ష్వాకువంశంలో జనించిన మాంధాత యొక్క కుమారుడు అయిన 'ముచుకుందు'డనే మహారాజు. దేవతలను బహుకాలం సంరక్షించాడు. వేల్పులు అతని దగ్గరచేరి ఇట్లన్నారు. ఓ వీరాగ్రేసరా! మమ్మల్ని సంరక్షిస్తూ ఇక్కడే ఉండిపోయావు. నీ పత్నులు, స్నేహితులు, చుట్టాలు, కుమారులు భూమిని విడిచారు. వారంతా మరణించారు. ఏ వరమయినా కోరుకో ఇస్తాము అనగా వారికి అభివాదం చేసి ముచుకుందుడు నిద్రను కోరుకున్నాడు. దేవతలిచ్చిన నిద్రకు లోబడి అతడు కొండ గుహలోపల ఇంతకాలమూ పవలించి ఉండినాడు. కాలయవనుడు భస్మమైన పిదప ముకుందుని ముచుకుందుని ఎదుట సాక్షాత్కరించాడు. ఆ మహానుభావున్ని రాజైన ముచుకుందుడు చూచాడు. నీవెడవు? ఇక్కడికెందుకు వచ్చావు?

మహాత్మా! నీకు సేవ చెయ్యాలని కోరుకుంటున్నాను. నేను మంధాత పుత్రుణ్ణి, నా పేరు ముచుకుందుడు అంటారు. దేవతల మేలు కొరకు బహుకాలం మేలుకొని ఉండినందున బడలిపోయి నిద్రలో మునిగి ఇంద్రియ వ్యాపారాలు మరచి ఉన్నాను. నేను నిద్రిస్తుండగా ఎవడో ఒకడు వచ్చాడు. తనపాపం వల్ల భస్మమై నశించాడు. నిన్ను దర్శించడానికి అసక్తుడనై దైన్యం పొందియున్నాను. అప్పుడు ముచికుందుని పలుకులు విని గోవిందుడిలా అన్నాడు.

ఓ రాజేంద్రా! ధర్మాన్ని స్థాపించడానికై బ్రహ్మ పూర్వం నన్ను ప్రార్థించాడు. యదుకులాన వసుదేవుని గృహంలో అవతరించాను. నన్ను వాసుదేవుడంటారు. నీ చూపు తగిలి దగ్ధుడైనవాడు కాలయవనుడు. పూర్వం నీవు నన్ను ఆరాధించావు. నీకిష్టమైన వరాలు అడుగు ఇస్తాను. అనగా ముచుకుందుడు నందపుత్రునికి

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

నమస్కరించి అతడు సాక్షాత్తు నారాయణుడని తెలిసి ఇరువదెనిమిదవ మహాయాగంలో భూమిపై పుండరీకాక్షుడవతరిస్తాడు అని గర్గుడు చెప్పిన మాట జ్ఞప్తికి తెచ్చుకొని ఇలా అన్నాడు.

సర్వేశ్వరా! నీ మాయచేత మోహితులై స్త్రీలును, పురుషులను నిన్ను భజింపరు. విత్తమునందును, గృహాదులందునూ తగులుంపొంది వారు వంచితులవుతున్నారు. నేను రాజునంటూ రథ, గజ, తురగ పదాతులతో విర్రవీగుతూ, భూమియందు అటునిటు క్రుమ్మరుతుంటినేగానీ నిన్ను తెలుసుకోక పోతిని. శరీరం కాలవశమై భయంకరములైన జంతువులచే భక్షింపబడటంవల్ల పురీషమనీ, మురిగిపోతే పురుగులనీ, కాలిపోతే బూది అనీ వ్యవహరింపబడుతోంది. సుందరీమణుల మందిరాలలో కామసుఖాలు అనుభవిస్తాడేగాని నిన్ను అన్వేషించడు. తపస్సుచేసి ఇంద్రపదవి నభలషిస్తాడే గాని నీ అమృతస్థానమును కోరడు. నన్ను మన్నించి భయరహితున్ని గావించి కాపాడుమంటూ వేడుకొన్న ముచుకుందుడితో ముకుందుడు ఇట్లన్నాడు.

ఓ రాజోత్తమా! నీవు క్షాత్ర ధర్మం అవలంబించి వేటమొదలైన వేడుకలతో జంతువులను చంపినావు. కనుక తపస్సుచేసి ఆ పాపంబాపుకో, మరుసటి జన్మలో బ్రాహ్మణుడవై, ప్రాణులందు మైత్రికలిగి నన్ను పొందగలవు. అని నారాయణుడు అతనికి వీడ్కోలిచ్చినాడు. ముచుకుందుడు మురవైరికి ప్రదక్షిణంచేసి గుహనుంచి వెలుపలికి వచ్చినాడు. అక్కడ నుండి గంధమాదన పర్వతాన్ని బదరికాశ్రమాన్ని చేరి అచ్యుతుని ఆరాదించాడు. శ్రీకృష్ణుడు మధురానగరానికి విచ్చేశాడు. జరాసంధుడు ఇరవై మూడు అక్షౌహిణుల సేనతో మధురానగరానికి దండెత్తి వచ్చాడు. రామకృష్ణులు పరుగెత్తి పరుగెత్తి ఒక పర్వతాన్ని ఆరోహించారు. జరాసంధుని భృత్యులచేత ముట్టించబడిన మహాగ్ని దరికొని ఆ పర్వతాన్ని కాల్చివేసింది. బలరామకృష్ణులు తప్పించుకొని ద్వారకాపురికి చేరుకున్నారు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

**రుక్మిణి కళ్యాణం :**

శుకబ్రహ్మను పరీక్షిత్తు – బ్రాహ్మణోత్తమా? రుక్మిణీ కళ్యాణం కథ వివరించ మనికోరాడు. అపుడు శుకబ్రహ్మ ఇలా అన్నాడు. కుండిన నగరముంది, దానికి భీష్మకుడు ప్రభువు. అతనికి రుక్మి, రుక్మధుడు, రుక్మకేశుడు, రుక్మనేత్రుడు అనే ఐదుగురు కొడుకులు రుక్మిణీదేవి కుమార్తెగా జన్మించింది. రుక్మిణి మాధవుని మనసులో తలచగా మగువకు చనుదోయి బిగువెక్కింది. తనకతడే భర్తయని నిర్ణయించుకొన్నది. శ్రీకృష్ణుడు కూడ కన్యామణియగు రుక్మిణిరూపం, సద్గుణాలు అన్నీ గ్రహించాడు. తప్పక పరిణయమాడాలని నిశ్చయించుకున్నాడు. చుట్టాలందరూ కృష్ణునకు రుక్మిణీదేవినిచ్చి పెండ్లిచేయాలని కృతనిశ్చయులయ్యారు.

రుక్మిమాత్రము వెన్నుని పట్ల ప్రబల విరోధం వహించాడు. తన చెల్లెలిని చేది దేశాధిపతి శిశుపాలునకు కట్టబెట్టవలెనని సంకల్పించాడు. తన మేలుకోరే అగ్ని ద్యోతనుడనే ఒక విప్రుణ్ణి రావించి రుక్మిణి ఇలా విన్నవించింది. రుక్మి నన్నిప్పుడు శిశుపాలునకిచ్చుటకు సిద్దమైనాడు. నీవు ద్వారకాపురికి వెళ్ళి చక్రాయుధనకు నా పరిస్థితి విన్నవించు. నా తండ్రి కూడా తనయుని ఆలోచన తగదని వారింప లేకున్నాడు. శౌరికి నా ప్రణయమెరిగించి ఇక్కడికి పిలచుకొని రావాలి.

అని రుక్మిణి చెప్పగా అగ్నిద్యోతుడు నగరానికి వెళ్ళినాడు. ఆ పరమ పురుషున్ని 'పెండ్లికుమారుడవు' కమ్మని ఆశీర్వదించాడు. బ్రాహ్మణులను దైవంగా భావించే ఆ మురారి వేల్పులు తన్ను పూజించునట్లు పూజించాడు. అగ్నిద్యోతను అడకువతో ఇట్లన్నాడు. రుక్మిణి సందేశం చిత్తగించండి, గోవిందున్ని పతిగా గోరి పుణ్యకార్యాలు సల్పిఉంటే వసుదేవుని కుమారుడైన శ్రీకృష్ణుడు నాకు ప్రాణేశ్వరుడౌతాడు. ఓ పద్మనాభా! రాక్షస వివాహ పద్ధతిలో నన్నెత్తుకొని వెళ్ళు. నేను నీవెంట వచ్చుటకు సిద్ధంగా ఉన్నాను.

మా ఇలవేల్పు మంగళ గౌరిని కొలవడానికి మావారు పంపుతారు. నేను ఊరి వెలుపలనున్న దుర్గగుడికి మ్రొక్కు చెల్లించడానికైన నగరి నుండి బయలు దేరివస్తాను. నీవు అడ్డగింపరాని నడవడిగల వాడవు. ఆ తరుణంలో నన్ను

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

నిరాటంకంగా వెంటతోడ్కొనిపో! నీవే నా పతివి కావాలని నిన్నే ధ్యానిస్తూ నా ప్రాణాలు నీకు అర్పిస్తాను. ఇది నా మనోనిశ్చయం. ఈ విధంగా అగ్నిద్యోతుడు రుక్మిణీదేవి పంపిన సందేశం వెన్నునకు విజ్ఞప్తి చేసి కర్తవ్యమేమో ఏలినవారే ఆలోచించాలి అంటూ మరల వైదర్భీవర్ణనకు ఉపక్రమించి ఇట్లన్నాడు.

నీకు రుక్మిణీ, రుక్మిణికి నీవు ఈడు జోడుగా ఉంటారు. మీకు వివాహం తప్పక జరుగుతుంది. ఆ వనజముఖిని కొని తేవటానికి వెంటనే బయలుదేరు. వైరి వర్గాన్ని నుగ్గు నుగ్గు గావించు. లోకానికి మేలు చేకూర్చు. అనగా నేను విదర్భ దేశం వస్తాను. అగ్ని జ్వాలను వెలికితెచ్చిన విధంగా శత్రువర్గాన్ని ఛేదించి కన్యారత్నాన్ని గైకొంటాను అని వచించి వివాహ ముహూర్తమెపుడో అడిగి తెలుసుకున్నాడు. ఒకే రాత్రి పయనించి వెన్నుడు విదర్భకు విచ్చేశాడు. అక్కడ తన కుమార్తెను శిశుపాలునకిచ్చుటకు ఒప్పుకొని శుభకార్య ప్రయత్నాలు చేయింపసాగాడు.

భీష్మకుడు రుక్మిణికి పరిణయ మహోత్సవం పరిసమాప్తి చెందడానికి రక్షాకరుణములు గావించారు. శిశుపాలుడు మహాటోపంతో కుండిన నగరానికి వచ్చాడు. శిశుపాలునికి పెండ్లి జరిపిస్తామంటూ జరాసంధుడూ, దంతవక్త్రుడు, సాల్వుడు, విదూరకుడు, పౌండ్రక వాసుదేవుడు మొదలైనవారు చతురంగ బలాలతో కదలివచ్చారు. భీష్మకుడు శిశుపాలునకెదురేగి పూజించి ఒకచోట విడిది ఏర్పాటు చేశాడు. ఆ సమాచారం విన్నాడు బలరాముడు.

వెన్నుడొక్కడే వెళ్ళినాడు. కన్యకను తెచ్చేటప్పుడు కదనం జరుగుతుంది అని తలచి అనుజుడేగిన మార్గాన బలభద్రుడు కూడా అసంఖ్యాకమైన సైన్యంతో అరుదెంచినాడు. ఆ పద్మాక్షుని రాకను ప్రతీక్షిస్తూ శుభం సూచిస్తున్న విధంగా ఎడమకన్ను, ఎడమభుజం అదిరినాయి. అగ్నిద్యోతనుని ఆగమనం గమనించి ఏదురేగగా ఆ విప్రుడు ఇట్లన్నాడు. బాలామణీ సుదర్శనాయుధుడు వచ్చేసినాడు. నిన్నుగొనిపోతాడు. నీ అదృష్టం నేటికి ఫలించాయి తల్లీ! అనగా విదర్భరాజపుత్రి ఇలా అన్నది. నా సందేశమునెరిగించి తోయజదళాక్షుని తోడ్కొని వచ్చినావు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

భూసురోత్తమా! నీకు దోసిలొగ్గి నమస్కరిస్తాను. భీష్మక మహారాజు బలరామకృష్ణులు తమ తనయ స్వయంవరానికి తరలివచ్చారని తెలిసి ఎదురేగి వారిని పూజించి విడుదులు ఏర్పాటు చేశాడు.

విదర్భ పట్టణ ప్రజలు శ్రీకృష్ణ భగవానుడు అరుదెంచిన వార్త ఆకర్ణించినవారై ఇలా పలికారు. ఈ చక్రాయుధుడు విదర్భ రాజ కుమారికి ఎంతో తగియున్నాడు. చక్కని దాంపత్యం. వీరిద్దరినీ ఆలుమగలుగా జతగూర్చి ఆ విధాత ఎంత నెరజాణ అనుకొన్నారు. రుక్మిణీదేవి గౌరీదేవి నర్చించుటకై అంతఃపురం నుండి అమ్మ వారి గుడికి బయలుదేరింది. బ్రాహ్మణ సువాసినులు పూలు పెట్టుకొని, చందనము పూసుకొని క్రొత్త చీరలుగట్టి, సొమ్ములు దాల్చి ఆమెను అనుసరించారు.

రుక్మిణి గోవిందుని పాదారవిందాలు హృదయంలో స్మరిస్తూ అంబికాలయానికి వచ్చింది. ముత్తైదువలయిన బ్రాహ్మణ సతులు పరమేశ్వర సహితంగా భవానికి అభిషేకం గావించారు. రుక్మిణిదేవిని దుర్గాదేవికి మ్రొక్కించినారు.

**50. ఉ॥ నమ్మితి నామనంబున సనాతనులైన యుమామహేశులన్**
**మిమ్ముఁ బురాణదంపతుల మేలు భజింతు గదమ్మ! మేటి పె**
**ద్దమ్మ దయాంబు రాశివి గదమ్మ హరిం బతి సేయు మమ్మ నిన్**
**నమ్మినవారి కెన్నఁడును నాశము లేదు గదమ్మ యీశ్వరీ!**(10-1743)

రుక్మిణి భవానిని ఇలా ప్రార్థించింది. వెన్నుని నాకు విభుని గావించు తల్లీ! అని వేడుకుంటూ బ్రాహ్మణ పత్నులకు ఉప్పు, అప్పములు, తాంబూలాలు, మంగళ సూత్రములు, చెఱకు గడలు ఇచ్చి పూజించింది. ఆ మత్తైదువలు దీవనలిచ్చి రుక్మిణీ రమణి తలపై అక్షతలుంచారు. ఇలా పలుకాంతులతో రుక్మిణి కాళికాలయం నుంచి బయలుదేరింది.

**51. మ॥ కనియెన్ రుక్మిణి చంద్రమండలముఖుం గంఠీరవేంద్రా వల**
**గ్ను నవాంభోజదళాక్షుఁ జారుతరపక్షున్ మేఘ సంకాశ దే**
**హు నగారాతిగజేంద్రహస్త నిభబాహుం జక్రిఁ బీతాంబరున్**
**ఘనభూషాన్వితుఁ గంబుకంఠు విజయోత్కంఠున్ జగన్మోహనున్**
(10-1749)

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

జగములను మోహింపజేసే శ్రీకృష్ణుని రుక్మిణీ దేవి చూసింది. ఆమె మదన బాణాలకు గురియై త్వరగా రథమెక్కడానికి కుతూహలపడింది. రుక్మిణిదేవిని పుండరీకాక్షుడు అవలోకించాడు. సకల రాజ లోకాన్ని లెక్కచేయక తిరస్కరించి రాకుమారిని రథమెక్కించుకున్నాడు. భూమ్యాకాశాలు దద్దరిల్లేటట్లు పాంచజన్యం పూరించాడు. బలరాముడు వెంటరాగా శ్రీకృష్ణుడు యాదవసైన్యంతో ద్వారకానగర మార్గం పట్టాడు. జరాసంధుడు మొదలైన రాజులందరూ యాదవవీరులను వెంబడించి 'నిలవండి నిలవండి' అని దిక్కరించి హుంకరించి పలికారు. శరవర్షం కురియించారు. శ్రీకృష్ణుని సేనను బాణాలతో కప్పివేయటం చూచి రుక్మిణి సిగ్గుతో శ్రీకృష్ణుని ముఖం అవలోకించింది. అపుడు శ్రీకృష్ణుడు ఓ కమలనయనా! మన యాదవవీరులు శత్రుసైన్యంలో ప్రవేశించి చీల్చి చెండాడుతారు. అని రుక్మిణీదేవిని ఊరడించాడు. బాణవర్షానికి నెత్తురుటేరులు ప్రవహించాయి. శిశుపాలున్ని చూచి ప్రాణాలతో బ్రతికే ఉన్నావు గదా! అని ఓదార్చారు. జరాసందుడు ఇలా అన్నాడు. శిశుపాలా విను, యాదవులకు కాలం కలిసి వచ్చింది. కాలం మనకు అనుకూలించిన భండన భూమిలో చెండాడగలము. శిశుపాలుని మనోవేదన తొలగించి తమ తమ దేశాలకు వెళ్ళిపోయారు. అంతట రుక్మి తన సోదరిని ఎత్తుకుపోవటం ఓర్చుకోలేక యుద్ధసంరంభం వహించి వెన్నుని వెన్నాడి వెళుతూ సారథితో ఇట్లన్నాడు. మన అరదమును అటుతోలుము పదును కలిగిన బాణాలు వుపయోగించి వాని పొగరు దించుతాను అని ఓ యాదవా! వెన్నదొంగా! క్షణమాగుము అని ఇట్లన్నాడు.

**52. సీ॥ మా సరివాడవా మా పాపఁ గొని పోవ?**
**నేపాటి గలవాడ? వేదివంశ?**
**మెందు జన్మించితి? వెక్కడఁ బెరిఁగితి?**
**వెయ్యది నడవడి? యెవ్వఁడెఱుఁగు**
**మానహీనుఁడ వీవు? మర్యాద లెఱుఁగవు**
**మాయగైకొని కాని మలయ రావు**
**నిజరూపమున శత్రునివహంబుపైఁ బోవు**
**వసుదేశుఁడవు గావు వావిలేదు**

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ఆ॥ కొమ్మ నిమ్ము, నీవు గుణరహితుండవు
విడువు విడువ వేని విలయకాల
శిఖిశిఖా సమాన శిత శిలీముఖముల
గర్వ మెల్లఁ గొందుఁ గలహమందు (10-1765)

వాడి బాణాలతో కదన రంగములో నీ గర్వం సర్వం హరిస్తాను. రుక్మి ఈ విధంగా పలుకుతుండగా నల్లనయ్య నవ్వుతూ ఒక బాణంతో అతడిచాపం, దేహం తూట్లు చేశాడు. ఎన్ని ఆయుధాలు ఎత్తినాడో అన్నిటిని ముక్కలు చేసినాడు. రుక్మి కత్తిబూని కమలాక్షుని సమీపించాడు. రుక్మిశిరం తెగ నరకడానికి ముందుకు వస్తున్న కృష్ణునకు రుక్మిణిదేవి అడ్డంవచ్చి ప్రాణేశ్వరుని పాదపద్మముల పట్టుకొని ఇలా అన్నది. నన్ను ఆదరించి మా అన్నను కాపాడు. అచ్యుతుడు మాకు అల్లుడైనాడని, మేము అదృష్టవంతులమని సంతోషించు మా జననీ జనకులు పుత్రశోకంతో పొగిలిపోతారు అని కన్నీళ్ళతో నారాయణునకు నమస్కరించింది.

రుక్మిని చంపక తల కత్తితో గొరిగి కురూపిని గావించాడు. బలభద్రుడు రుక్మిని కనుగొని కమలాక్షునితో ఇట్లన్నాడు. నీవు శత్రువులని కొందరికి కీడు చేయవు. మిత్రులని మరికొందరికి మేలుగూర్చవు. సమభావంతోనే మెలగుతావు. ఈ భేదబుద్ధి నీకెందుకు కలిగిందో. బలరాముడిలా అచ్యుతుని అదలించి రుక్మిణీదేవి నవలోకించి ఇట్లన్నాడు. నీ తోబుట్టినవాడు కర్మశేషంతో ఈనాడిక్కడి ఈ విధమైన పరాభవం పొందినాడు. చంపదగిన నేరం చేసినప్పటికీ బంధువులను చంపరాదు. క్షమించి విడిచిపెట్టుటయే న్యాయం. చంపితే పాపం తప్పదు, అవమానంతో చస్తున్నవాన్ని మళ్ళీ చంపడమెందుకు?

ధరణికోసం, ధనధాన్యాల కోసం, అంగనల కోసం ఆత్మాభ్యున్నతి కోసం, ఐశ్వర్యం కోసం అన్యులను హింసిస్తారు. నీవు మతిమంతురాలవు. అజ్ఞానుల మాదిరి శోకించటం నీకు తగదు. ఈ రీతిగా బలభద్రుడు ప్రభోదించాడు. రుక్మిణీదేవి విచారం విడిచిపెట్టింది. రుక్మి తన వికార రూపానికి పరితపిస్తూ శౌరిని జయించిగాని కుండిన నగర ప్రవేశం చెయ్యనని ప్రతిజ్ఞపట్టి పట్టణ సమీపంలోనే ఉండిపోయాడు. నారాయణుడు రాజసంతో ఇందుముఖిని తోడ్కొని

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

వచ్చాడు. యదువల్లభుని పురంలో పెళ్ళి పనులు ప్రారంభింపబడినాయి. ఆ శుభ సమయాన రుక్మిణిని శ్రీకృష్ణమూర్తి పెండ్లాడినాడు. ఆయన యశస్సు నలుదిశలా వ్యాపించింది.

ముకుందుని వివాహానికి కేకయ, కురు, సృంజయ, యదు, విదర్భ, కుంతి దేశాల రాజులు ఇతర రాజులకంటే అపరిమితమైన ఆనందం అనుభవించారు. ఓ పరీక్షిన్మహారాజా! ఆదిలక్ష్మీ అవతారమైన రుక్మిణితో సుఖిస్తున్న శ్రీకృష్ణుని చూచి పట్టణంలోని ప్రజలందరూ భయం విడనాడి ఎంతో సంతోషంతో విలసిల్లినారు. అని శుక యోగీంద్రుడు పరీక్షిన్నరేంద్రునకు రుక్మిణీ కల్యాణగాథ వినిపించాడు. ఈ కథను చదవినా, వినినా, సకల శుభాలు చేకూరుతుందని గ్రహించాలి.

సూతుడు భాగవత కథను ఇలా కొనసాగించాడు. పరీక్షిన్మమహారాజు రుక్మిణి పరిణయం జరిగిన తర్వాత కథను వివరించమని అడుగగా శుకయోగి ఇలా చెప్పనారంభించాడు.

## ౨. ప్రద్యుమ్న కుమార చరిత్ర :

విష్ణుదేవుని కుమారుడైన మన్మథుడు పూర్వం పరమేశ్వరుని కంటి మంటలలో కాలి బూడిద అయిపోయి ఈశ్వరున్ని తన దేహంకోసం ప్రార్థించి రుక్మిణీ కృష్ణులకు విష్ణుమూర్తి అవతారమో అనేటట్లు ఉద్భవించాడు. ఆ బాలుడు ప్రద్యుమ్నుడు శిశువుగా పురిటి గృహంలో తల్లి పొత్తిళ్ళలో ఉండగా శంబరుడనే రాక్షసుడు ఆ బాలున్ని అపహరించుకొనివెళ్ళి సముద్రంలో పారవేశాడు.

చేప ఒకటి ఆ బాలున్ని మ్రింగివేసింది. జాలరులు ప్రద్యుమ్నుని మ్రింగిన చేపలతోబాటు పట్టి శంబరునికిచ్చారు. శంబరుడు ఆ చేపలను వండి తెమ్మన్నాడు. వంటవారు ఆ చేపలను కోయగా బాలుడు కనిపించాడు. ఈ విషయాన్ని రతిదేవికి విన్నవించారు. నారదమహర్షి ఈ బాలుని పుట్టుకనూ శంబరుని ప్రయత్నాన్ని, బాలున్ని చేపమ్రింగడం చెప్పాడు. మాయావతి అనే పేరుతో నీతిగా జీవిస్తున్న రతిదేవి శంబరుని అనుమతితో ఆ బాలుని పోషింపసాగింది. ఆ బాలుడే పెద్దవాడు

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

కాగా మాయావతి సిగ్గుతో ఆకట్టుకోవడానికి ప్రయత్నించింది. అపుడు ప్రద్యుమ్నుడు ఆమెతో ఇలా అన్నాడు. నన్ను మోహించుట ధర్మకార్యం కాదు అనగా ప్రద్యుమ్నునితో రతీదేవి ఇట్లన్నది. నీవు విష్ణుమూర్తి పుత్రుడవైన మన్మథుడవు. గత జన్మలో నేను నీ భార్యనైన రతీదేవిని.

ఈ శంబరుడు మాయలమారి. నిన్ను అపహరించి తెచ్చిన తరువాత ఎంతగా దుఃఖించి ఉండదో, మాయావతి ప్రద్యుమ్నునికి శత్రువుల మాయలను మాయింపజేయగల 'మహామాయ' అనే విద్యను ఉపదేశించింది. మాయాయుద్ధ ప్రవీణుడైన ప్రద్యుమ్నుడు శంబరున్ని ఓరీ! నిన్ను యుద్ధ సముద్రంలో పడేవేస్తాను. వేగంగా రారా! అని పిలిచాడు. శంబరుడు గదాదండంతో ప్రద్యుమ్నుని కొట్టాడు. ప్రద్యుమ్నుడు కూడా గదతో రాక్షసుని మోదాడు.

శంబరుడు మయుడు నేర్పిన రాక్షస మాయతో ఆకాశంలోకి ఎగిరి ప్రద్యుమ్నునిపై బాణవర్షం కురిపించాడు. ప్రద్యుమ్నుడు సాత్విక మాయ అనే విద్యను ప్రయోగించి శంబరుని శర వర్షాన్ని ఆపగలిగాడు. ప్రద్యుమ్నుడు యమధర్మరాజువలె శంబరుని శిరస్సు ఖండించాడు. ప్రద్యుమ్నుని తీసుకొని రతిదేవి ఆకాశమార్గంగుండా ద్వారకానగరానికి వచ్చింది. శ్రీకృష్ణుడిలా ఉన్నాడే గాని శ్రీకృష్ణుడు కాడని భావించి ద్వారకానగర స్త్రీలు శ్రీకృష్ణుని కుమారుడైన ప్రద్యుమ్నుని సమీపించారు.

రుక్మిణీదేవి క్రీగంటితో ఆ కుమారుని రూపురేఖలను చూచి పాలిండ్లు చేపగా దైన్య సంభ్రమాలతో చెలికత్తెతో ఇలా అనింది. నా కుమారుడు నా పొత్తిళ్ళ నుండి దూరమైన నాటి నుండి బ్రతికి ఉంటే వయోరూప రేఖావిలాసాలలో ఈ యువకుడంతటివాడై ఉంటాడు అని ఆలోచిస్తుండగా శ్రీకృష్ణుడు దేవకీ వసుదేవులను తీసుకొని అక్కడకు వచ్చాడు. నారద మనీంద్రుడు వచ్చి శంబరుడు ఈ బాలుని అపహరించుకొనిపోయినప్పటి నుండి జరిగిన కథనంతా వివరించాడు. రతి ప్రద్యుమ్నులను రుక్మిణీదేవి తన పుత్రుని కౌగలించుకొని ఇలా అన్నది. శ్రీకృష్ణుని పుత్రుడైన ప్రద్యుమ్నుని గాంచిన పరకాంతలు ఈ మన్మథుని చూచి మోహాంధకారంలో మునిగిపోరా? అని చెప్పి శుకుడిట్లంటున్నాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

## 10. శతధన్వుడు, సత్రాజిత్తు, సత్యభామ :

సత్రాజిత్తు సూర్యుని భక్తితో ఆరాధించాడు. సూర్యుడు అతని భక్తికి సంతోషించి అతనికి శ్యమంతక మణిని ఇచ్చాడు. ఆ మణిని కంఠంలో ధరించి సత్రాజిత్తు సూర్యునిలాగా వెలిగిపోతూ ద్వారకానగరానికి వచ్చాడు. సత్రాజిత్తు శ్యమంతక మణిని బ్రాహ్మణులచేత ప్రదర్శింప చేసాడు. ఆ మణి దిన దినమూ ఎనిమిది బారువులు బంగారాన్ని ప్రసాదిస్తుంది. శ్యమంతక మణిని ఉగ్రసేనునకు ఇమ్మని శ్రీకృష్ణుడు సత్రాజిత్తును అడిగాడు. సత్రాజిత్తు అందుకు నిరాకరించాడు.

సత్రాజిత్తు తమ్ముడైన ప్రసేనుడు శ్యమంతక మణిని కంఠాన ధరించి అరణ్యానికి వేటకు వెళ్ళాడు. ఒక సింహం ప్రసేనుని చంపి ఆ మణిని నోట కరుచుకొని వెళుతుండగా జాంబవంతుడు ఆ సింహాన్ని సంహరించి దిక్కులను వెలిగించే తేజస్సుతో గూడిన మణిని అందుకున్నాడు. జాంబవంతుడు తన ప్రియ కుమారునికి ఆట బంతిగా ఇచ్చాడు. సత్రాజిత్తు తన తమ్ముడైన ప్రసేనుడు వేటకుపోయి తిరిగి రానందుకు ఎంతగానో దుఃఖించాడు.

నా తమ్ముడు శ్యమంతక మణిని ధరించి అరణ్యానికి వెళ్ళాడు. శ్రీకృష్ణుడు మణికోసం నా తమ్ముణ్ని సంహరించాడు. హరికి ఏ మాత్రమూ మర్యాదలేదని దూషింపసాగాడు. ఆ దూషణ వాక్యాలను శ్రీకృష్ణుడు విని 'నాలో ఏ దోషమూ లేదు, ఈ నింద నాపై వచ్చింది. ఈ నింద ఏలా నేను తొలగించుకోవాలి' అని ఆలోచించాడు. ప్రసేనుని సంహరించిన సింహాన్ని చంపి మణిని తీసుకొని ఎలుగుబంటి వెళ్ళిన గుహనూ కృష్ణుడు ఆసక్తితో చూచాడు.

తనవెంట వచ్చిన వారినందరినీ గుహ ద్వారం వద్ద వుంచి శ్రీకృష్ణుడు గుహ లోపలికి వెళ్ళిచూడగా ఒక బాలుని ఎదుట వ్రేలాడదీసిన శ్యమంతక మణిని చూచాడు. శ్రీకృష్ణుడు మెల్లగా ఆ శిశువు దగ్గరకు వెళ్ళగా దాది బెదిరి పెద్దకేక వేసింది. అప్పుడే జాంబవంతుడక్కడికి వచ్చి శ్రీకృష్ణుడే తన ప్రభువైన శ్రీరామచంద్రుడని గ్రహించక కృష్ణునితో యుద్ధం చేయడానికి పూనుకొన్నాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

కృష్ణ జాంబవంతుల యుద్ధం పన్నెండు రోజులు సాగింది. జాంబవంతుని బలం తగ్గిపోయింది. భయకంపితుడై కృష్ణపరమాత్మునితో ఇలా అన్నాడు. సముద్రానికి సేతువు కట్టినవాడవు, రావణాసురుని శిరస్సులు త్రెంచినవాడవూ, విభీషణుని రాజుగా చేసిన వాడవూ నీవే కదా! మహాత్మా! పొరబడి నీకపచారం చేశాను. నన్ను మన్నించు అని వేడుకొన్నాడు.

అపుడు కృష్ణుడు భల్లూకరాజా! ఈ శ్యమంతక మణిని నేనపహరించానని అజ్ఞానులు నాపై వేసిన అపనిందను తొలగించుకోవాడానికి నీ మందిరమైన గుహకు వచ్చాను అని కృష్ణుడు అనగా జాంబవంతుడు సంతోషించి శ్యమంతక మణిని కుమార్తెయైన జాంబవతి అనే పేరుగల కన్యకామణిని తెచ్చి హరికి కానుకగా ఇచ్చాడు. వెంటనే మణితో, బాలామణితో కృష్ణుడు వేగంగా ద్వారక చేరాడు. రాజసభకు సత్రాజిత్తును రప్పించి జరిగిన విషయమంతా చెప్పి మణిని అతనికి అప్పగించాడు. సత్రాజిత్తు పరిపరి విధాల దుఃఖించి శ్రీకృష్ణునకు తన పుత్రికా రత్నాన్ని, శ్యమంతక రత్నాన్ని సమర్పించాడు. శ్రీకృష్ణుడు కీర్తికాంచగలిగిన సత్యభామను పెండ్లాడాడు. ఈ శ్యమంతక మణిని సూర్యభగవానుడు నీకు ప్రసాదించాడు. మాకు మణులకు కొదువలేదు. ఈ కన్యామణి చాలు అని శ్రీకృష్ణుడు శ్యమంతక మణిని తిరిగి సత్రాజిత్తుకు ఇచ్చివేశాడు. ఇలా ఉండగా పాండవులు కుంతీ సహితంగా లక్క ఇంటిలో దగ్ధమయ్యారని విన్నాడు శ్రీకృష్ణుడు. సర్వమూ ఎరిగి హస్తినాపురానికి వెళ్ళి కృప విదుర గాంధారీ భీష్మ ద్రోణులను ఓదార్చాడు.

అక్రూరుడూ, కృతవర్మా, శతధన్వున్ని చూచి దుర్మార్గుడైన సత్రాజిత్తు సత్యభామను మనకిస్తానని చెప్పి శ్రీకృష్ణునికిచ్చి వివాహం చేసి మాట తప్పాడు. నీవు ఏదో విధంగా శ్యమంతక మణిని గ్రహించు అని ప్రేరేపించారు. శతధన్వుడు నిద్రిస్తున్న సత్రాజిత్తును బలవంతంగా చంపివేశాడు. సత్రాజిత్తు భార్యలు రోదిస్తుండగా లోభంతో మణిని తీసుకొని వెళ్ళాడు. సత్యభామ తండ్రి మరణానికి దుఃఖించి తండ్రి శరీరాన్ని నూనెతొట్టెలో పెట్టించి శ్రీకృష్ణునితో మరణవార్త తెలిపింది.

శ్రీకృష్ణుడు శతధన్వుని సంహరించడానికి నిశ్చయించుకొనగా శతధన్వుడు

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ప్రాణభయంతో కృతవర్మ ఇంటికి వెళ్ళి తనకు సహాయపడమని కోరాడు. కృతవర్మ బలరామకృష్ణుల నెదరించడానికి సమర్థులెవ్వరు? అని తిరస్కరించగా అక్రూరుని సహాయం చేయమని అర్థించాడు. అక్రూరుడు ఇలా చెప్పాడు.

**53. సీ॥ ఎవ్వండు విశ్వంబు నెల్ల సలీలుఁడై పుట్టించు రక్షించుఁ బొలియఁ జేయు**
**నెవ్వని చేష్టల నెఱుఁగరు బ్రహ్మాదు లెవ్వని మాయ మోహించు భువన**
**మేడేండ్ల పాపఁడై యే విభుఁ డొకచేత గోరక్షణమునకై కొండ నెత్తె**
**నెవ్వఁడు కూటస్థుఁ డీశ్వరుఁ డద్భుత కర్ముఁ డనంతుండు కర్మసాక్షి**
**తే॥ యట్టి ఘనునకు శౌరికి ననవరతము**
**మ్రొక్కెదముగాక! విద్వేషమునకు నేము**
**వెఱతు మొల్లము నీవొండు వెంటఁ! బొమ్ము**
**చాలు పదివేలు వచ్చె నీ సఖ్యమునను** (10–ఉ–88)

అక్రూరుడు వాసుదేవునకు నమస్కరించే వాళ్ళమేగాని వైరానికి రాము అనగానే శ్యమంతక మణిని అక్రూరునకిచ్చి మిథిలానగర ప్రాంతం చేరాడు. అక్కడ శతదన్వుడు పారిపోతుండగా చక్రఘాతానికి శతధన్వుని శిరస్సు భయంకరంగా తెగి క్రిందపడింది. శ్రీకృష్ణుడు శతధన్వుని సంహరించి అతని దగ్గర వెతికాడు. కాని శ్యమంతక మణి కనిపించలేదు. ఈ మాట బలరామునకు చెప్పగా నాకు జనక భూపాలుని చూడాలనే కోరిక కలిగింది. నేను మిథిలకు వెళ్ళివస్తానని చెప్పి, కృష్ణుని ద్వారకకు పంపాడు. బలరాముడు జనక మహారాజు వద్ద కొన్ని సంవత్సరాలు మిథిలలో ఉన్నాడు. ఆ సమయంలో దుర్యోధనుడు మిథిలకు వెళ్ళి జనకుని చేత గౌరవింపబడినవాడై బలరామునిచెంత గదా యుద్ధకౌశలము నంతటినీ పట్టుదలతో నేర్చుకొన్నాడు.

శ్రీకృష్ణుడు ద్వారకచేరి సత్రాజిత్తుకు పరలోక క్రియలు జరిపాడు. అక్రూర కృతవర్మలు ద్వారకానగరం విడిచి ఎన్నో యోజనాల దూరం వెళ్ళారు. అక్రూరుడు లేనందువల్ల వర్షాలు కురియలేదు. వయోవృద్ధులు భయపడి శ్రీకృష్ణునితో ఇలా

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

అన్నారు. కాశిరాజు తన రాజ్యంలో వర్షాలు కురవనప్పుడు శ్వఫల్కుని తీసుకొని వెళ్ళి 'కాందిని' అనే తన కన్యనిచ్చి వివాహం చేసి సత్కరించగా కాశి రాజ్యంలో వానలు కురిశాయి. శ్వఫల్కుని కుమారుడైన అక్రూరుడు కూడా అంతటివాడే. మహా తపస్వి. అతనిని రప్పించండి అని కోరగా శ్రీకృష్ణుడు దూతలను పంపి అక్రూరున్ని రప్పించాడు. అక్రూరుడు శ్యమంతక మణిని కృష్ణునికి సమర్పించాడు. శ్రీకృష్ణుడు శ్యమంతక మణిని తన బంధువులకందరికీ చూపించాడు.

చక్రాయుధుడు తన నిష్కళంకత్వాన్ని సర్వజనులకూ తెలిపి స్యమంతక మణిని తిరిగి అక్రూరునికే ఇచ్చివేశాడు. శ్రీకృష్ణుడు స్యమంతక మణిని తెచ్చిన కథను విన్నా, పఠించినా, తలచినా జనుల పాపాలు పటాపంచలౌతాయి. అపకీర్తి తొలగిపోతుంది.

పాండవులను చూచి రావాలని శ్రీకృష్ణుడు ఇంద్రప్రస్థ నగరానికి వెళ్ళాడు. పాండునందనులు సర్వేశ్వరుడైన శ్రీకృష్ణుని కౌగలించుకున్నారు. పాంచాల పుత్రి ద్రౌపది పద్మాక్షునికి మ్రొక్కింది. కుంతీదేవి వద్దకు వెళ్ళి నమస్కరించి కృష్ణుడిలా అన్నాడు. నీ కుమారులు ద్రౌపదీ నీ హృదయానికి ఆనందం కల్గిస్తుండగా సమ్మోదంతో జీవితం గడుపుతున్నావా? అని అడుగగా దుర్యోధనుడు చేసిన అపకారాన్ని తాముపడ్డ కష్టాలనూ చెప్పి శ్రీకృష్ణునకు పెద్దరికమిచ్చి ఇట్లన్నది. ఓ పుణ్యాత్మా! మమ్మల్ని మరచిపోకుండా నీవు కరుణతో మా చిక్కుల నన్నిటినీ తొలగిస్తున్నావు, నా భాగ్యంకాక మరేమిటి? సనందాది మహర్షులే నిన్ను పట్టలేరు. అట్టి మహానుభావడవు నీవు. నీవు మా బంధువయ్యావు. అల్పులమైన మమ్ములను చూడవచ్చావు. పూర్వజన్మలో మేము ఎంతటి తపస్సు చేశామో! అని వారు స్తుతించారు.

శ్రీకృష్ణుడు ఇంద్రప్రస్థంలోని ప్రజలకు నేత్రానందం కల్గిస్తూ అక్కడే కొన్ని నెలలపాటు ఉన్నాడు. కృష్ణార్జునులు యమునా తరంగాలలో సూర్యుని కుమార్తెను చూచారు. కృష్ణుడు పంపగా అర్జునుడు ఆ అమ్మాయి వద్దకు వెళ్ళి నీపేరేమిటి? నీ వివరములు తెలుపుము? అని కోరగా కాళింది ఇట్లా అనింది. నేను సూర్యుని

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

కుమార్తెను శ్రీకృష్ణుని భర్తగా కోరి తపస్సు చేస్తున్నాను. శ్రీకృష్ణుడు నన్ను పెండ్లాడతాడని నా తండ్రి చెప్పియున్నాడు. కాళింది చెప్పిన మాటలను అర్జునుడు శ్రీకృష్ణునకు విన్నవించాడు. కాళిందిని రథమెక్కించుకొని ధర్మరాజు దగ్గరకు వెళ్ళాడు. పాండవులు కోరగా విశ్వకర్మ వచ్చి ఇంద్రప్రస్థ పురాన్ని చిత్రవిచిత్రంగా అలంకరించి దిద్దాడు.

ఖాండవ వనాన్ని అగ్నిదేవుడికి ఆహారంగా అర్పించడానికి నిశ్చయించుకొని అర్జునుని రథానికి శ్రీకృష్ణుడు తాను సారథి అయ్యాడు. నరనారాయణుల సహాయంతో అగ్నిదేవుడు ఖాండవ వనాన్ని దహించి అక్షయ తూణీరాలు గాండీవమనే ధనస్సు దివ్య రథమూ తెల్లగుఱ్ఱాలూ సమర్పించాడు. మయుడు ఒక మహాసభను నిర్మించి అర్జునునకు బహుకరించాడు. ఆ సభలోనే దుర్యోధనుడు సంచరిస్తూ భూమికి జలాశయానికి తేడా తెలియక అవమానం పొందాడు.

## 11. కాళింది, మిత్రవింద, నాగ్నజితి, భద్ర, లక్షణ :

శ్రీకృష్ణుడు ఒక శుభ ముహూర్తంలో కాళిందిని పరిణయమాడాడు. అవంతీ పరిపాలకులైన విందాను విందులు దుర్యోధనునకు వశమయ్యారు. వారి తల్లియైన రాజాధిదేవి శ్రీకృష్ణునికి మేనత్త. వారు తమ చెల్లెలి పెండ్లికి స్వయంవరం చాటించారు. రాజులందరూ చూస్తూ ఉండగా శ్రీకృష్ణుడు మిత్రవిందను చేకొన్నాడు. కోసల దేశాన్ని నగ్నజిత్తు అనేరాజు పరిపాలిస్తున్నాడు. అతని కుమార్తె నాగ్నజిత్తి. మదించిన ఏడు ఆబోతులు ఆ రాజు దగ్గర ఉన్నాయి. ఆ వృషభాలను తన బాహుబలంతో ఎవడు కట్టివేస్తాడో అతడే నాగ్నజితికి భర్త అని ఆ రాజు నిర్ణయించాడు. కృష్ణుడు నాగ్నజితిని కోసలరాజును చూచి నీ కుమార్తెను నేను కోరుకుంటున్నాను. ఆ మాటలు విని రాజు ఈ విధంగా అన్నాడు. ఏడు వృషబాలను బాహుబలంతో ఎదుర్కొని ఎవడు జయిస్తాడో అతనికి నా కుమార్తె నిచ్చి వివాహం జరుపుతానని చాటించాను. ఈ రోజు పోరాడి జయించి చంద్రముఖియైన మా నాగ్నజితిని చేపట్టు. శ్రీకృష్ణుడు ఆ ఏడు వృషభాలను

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

పట్టుకొని గ్రుద్ది క్రుమ్మి అవలీలగా నేలపై కూలద్రోశాడు. నగ్నజిత్తు తన కుమార్తెను కృష్ణునకిచ్చి వివాహం చేశాడు. ఆబోతులను ఓడించలేని రాజులందరూ మార్గ మధ్యంలో అడ్డగించారు. శ్రీకృష్ణుని పైకి రాగా అర్జునుడు వారినెదుర్కొన్నాడు. శత్రువులను అందరినీ హతమార్చాడు.

కేకయ దేశాధిపతియైన శ్రుతకీర్తి కుమార్తె అయిన భద్రను శత్రువులెల్లరూ తల్లడిల్లగా శ్రీకృష్ణుడు వివాహమాడాడు. శ్రీకృష్ణుడు మద్రరాజు కుమార్తె, శుభ లక్షణ అయిన లక్షణను పరిగ్రహించాడు. శ్రీకృష్ణునికి రుక్మిణి, జాంబవతి, సత్యభామ, కాళింది, మిత్రవింద, నాగ్నజితి, భద్ర, లక్షణ అనేవారు అష్ట భార్యలయ్యారు. నరకాసురుని సంహరించి అతని చెరలో నున్న రోహిణి మొదలైన పదహారువేల మంది కన్యకామణులను పరిగ్రహించాడు అని చెప్పగా పరీక్షిత్తు విని ఇలా అన్నాడు. ప్రియపుత్రుడైన నరకాసురుని శ్రీకృష్ణుడు ఎందుకు సంహరించాడు.

ఇలా ప్రశ్నించిన ఆ పరీక్షిన్నరేంద్రునితో శుక మునీంద్రుడిలా చెప్పాడు. నరకాసురుడు అదితిదేవి కుండలాలనూ, వరుణ దేవుని ఛత్రాన్ని, దేవతల మణి పర్వతాన్ని అపహరించాడు. దేవేంద్రుడు శ్రీకృష్ణునికి నరకుని అత్యాచారాలు విన్నవించాడు. శ్రీహరి నరకాసురుని సంహరించడానికి గరుడ వాహనం ఎక్కి వెళ్ళబోతున్న సమయంలో సత్యభామ ఆయనతో ఇలా అన్నది.

### 12. శ్రీకృష్ణుడు నరకాసురుని వధించుట :

ప్రభూ! నీవు రణరంగంలో విజృంభించి రాక్షసుల సమూహాలను చెండాడుతుంటే నీ ప్రావీణ్యం చూడాలని కోరికగా ఉంది. నీ వెంట తీసికొనిపో! అని అడిగిన సత్యభామతో శ్రీకృష్ణుడిలా అన్నాడు. అబలవైన నీవెక్కడ? రణరంగ మెక్కడ? యుద్ధరంగానికి నీవెందుకు నేను త్వరగా తిరిగి వస్తాను. వద్దు వద్దు నీవు రావద్దు అనగా నాకేం భయం నేను నీతోవస్తాను అని అభిమానవతిఐన సాత్రాజితి నమస్కరించింది. శ్రీకృష్ణుడు సత్యభామవంక మెచ్చుకోలుగా చూచాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

సత్యభామను వెంటబెట్టుకొని గరుత్మంతునిపై ఎక్కి ఆకాశమార్గాన ప్రాగ్జ్యోతిష పురాన్ని చేరాడు. పాంచజన్యమనే శంఖాన్ని పూరించాడు. ఆ ధ్వని విని మురాసురుడు నిద్రమేల్కొన్నాడు. మ్రింగడానికి ప్రయత్నించినట్లు శ్రీకృష్ణుని సమీపించాడు. శ్రీకృష్ణుడు తన చక్రాయుధంతో ఆ రాక్షసుని అయిదు తలలనూ అవలీలగా ఖండించాడు. మురాసురుని ఏడుగురు కుమారులు నరకాసురునిచేత ప్రేరేపింపబడిన తామ్రుడు, అంతరిక్షుడు, శ్రవణుడు, విభావసుడు, వసుడు, నభస్వంతుడు, అరుణుడు అనేవారు అనేకాయుధాలను కృష్ణునిపై ప్రయోగించారు. ఆ బాణాలను నువ్వు గింజలంత ముక్కలు చేసివేశాడు శ్రీకృష్ణుడు.

నరకాసురుడు సత్యభామతోయున్న శ్రీకృష్ణుని చూచాడు. ఆ గోపాల కృష్ణుడు సాత్రాజితికి సంగ్రామ రహస్యాలను భోదిస్తున్నాడు. నరకాసురుడు యుద్ధానికి సిద్ధం కావటం సత్యభామ చూచింది. తొందరగా ముందుకువచ్చింది. చీరముడి బిగించి పైట సవరించుకొని మురాంతకుని చెంత నిబ్బరంగా నిలిచింది.

సత్యభామను చూచి యాదవశ్రేష్టుడైన మాధవుడు సరసంగా సంభాషించాడు.

**54. కం॥ లేమా! దనుజుల గెలువఁగ**
**లేమా? నీవేల కడఁగి లేచితి? విటు రా**
**లే మాను మాన వేనిన్**
**లేమా విల్లందికొనుము లీలం గేలన్** (ద.ఉ.-172)

**55. కం॥ హరిణాక్షికి హరి యిచ్చెను**
**సురనికరోల్లాసనమును శూరకఠోరా**
**సురసైన్యత్రాసనమును**
**బలగర్వ నిరాసనమును బాణాసనమున్** (ద.ఉ.-172)

శత్రువుల గర్వాన్ని అణచివేసే ధనస్సును సత్యభామచేతికిచ్చాడు. ఆ ధనస్సును అందుకొన్నది సత్యభామాదేవి. ఆ నారీమణి రాక్షసనారుల కంఠాలలో మంగళ సూత్రాలు తెగేటట్లు నారి బిగించి ధనుష్టంకారం చేసింది. సత్యభామ బాణం తొడగడం, లాగడం, ప్రయోగించడం గూడా గుర్తించలేనంత వేగంగా యుద్ధం

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

చేయసాగింది. శత్రువైన నరకాసురున్ని నొప్పిస్తున్నది. సరసపు చూపులు ప్రసరింపజేస్తూ శ్రీకృష్ణుని మెప్పిస్తున్నది. శ్రీకృష్ణునిలో శృంగార రసం నరకాసురునిలో వీరరసం విస్తరిల్లేటట్లుగా సత్యభామ సమరం సాగించింది. ఆమెను శ్రీకృష్ణుడు సముచిత సల్లాపాలతో పొగడి ఆమె చేతినుండి ధనుస్సును తిరిగి తీసుకున్నాడు. అప్పుడు నరకాసురుడు శ్రీకృష్ణునితో ఇలా పలికాడు. పురుషుల ఎదుట ఒక స్త్రీ పౌరుషం ప్రదర్శిస్తుంటే యుద్ధం మాని మౌనం ప్రదర్శించటం నీకు గొప్పకాదు. అని అనగా శ్రీకృష్ణుడు నరకాసురుని సైన్యంపై శతఘ్ని అనే దివ్యాస్త్రాన్ని ప్రయోగించాడు.

గరుత్మంతుని రెక్కల విసురువలన పుట్టిన గాలి వేగానికి నిలువలేక నరకుని సైనికులు పట్టణంలోకి పారిపోయారు. నరకాసురుడు శూలాన్ని ప్రయోగిస్తుంటే చక్రాయుధాన్ని వానిమీద ప్రయోగించాడు. ఆ చక్రం నరకుని శిరస్సును తెగవేసింది. 'శ్రీకృష్ణుడు నాతల త్రుంచా'డని భూదేవిని అధిక్షేపిస్తున్నట్లుగా నరకాసురుడు యుద్ధరంగంలో నేలపై కూలిపోయాడు. దేవతలప్పుడు పూలవాన కురిపించారు. అప్పుడు భూదేవి వాసుదేవుని ఇలా స్తుతించింది. ఆదిపురుషుడవు, పరమాత్ముడవు, పుట్టుకలేనివాడవు, బ్రహ్మ పుట్టుకకు కారణమైన వాడవు. అట్టి నీకు నేను నమస్కరిస్తున్నాను. నేను (భూమి), నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, శబ్ద స్పర్శరూప గంధాలు సమస్త ప్రపంచం అద్వితీయుడవైన నీయందే ఉద్భవిస్తాయి.

ఈ బాలుడు నరకుని కుమారుడు. నిన్ను చూచి భయపడుతున్నాడు. వీడు వేరేదిక్కులేనివాడు. నీ పాదాలనే ఆశ్రయించాడు. ఈ విధంగా భూదేవి భక్తితో హరికి నమస్కరించి పూజించగా శ్రీకృష్ణుడు నరకుని కుమారుడైన భగదత్తునికి అభయమిచ్చి సర్వ సంపదలనూ ప్రసాదించాడు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

## 13. శ్రీకృష్ణుడు పారిజాతమును దెచ్చుట :

నరకుడు చెరపట్టి తెచ్చిన పదహారువేల మంది రాజ కన్యలను చూచాడు. నేనే శ్రీకృష్ణుని భార్యనౌతానని ఆ కన్యలందరూ తమలో తాము తలపోశారు. పదారువేల మంది స్త్రీలను పల్లకీలలో ఎక్కించి ద్వారకకు సాగనంపాడు. శ్రీకృష్ణుడు దేవేంద్రుని పట్టణమైన అమరావతికి వెళ్ళాడు. శ్రీకృష్ణుడు పారిజాతావృక్షాన్ని పెకలించి గరుత్మంతునిపై పెట్టాడు. దేవేంద్రుడు శ్రీకృష్ణా! దొంగతనంగా పారిజాత వృక్షాన్ని అపహరించుకొని వెళ్ళవద్దు. అని త్రోవకు అడ్డంవచ్చి శ్రీకృష్ణుని ఎదిరించాడు. దేవేంద్రాదులను ఓడించి శ్రీకృష్ణుడు పారిజాత వృక్షాన్ని భూలోకానికి తెచ్చి సత్యభామాదేవి ఉద్యానవనంలో నాటించాడు. శ్రీకృష్ణుడు పదునారువేల రాజకన్యకలందరకూ సౌధాలను ఏర్పాటు చేయించాడు. పదహారు వేలమంది రాజకన్యలను పదహారువేల రూపాలతో, పదహారు రీతులతో శోభిస్తూ శాస్త్రోక్తంగా వివాహమాడాడు. బాలామణులందరియందూ గృహస్థ ధర్మాన్ని పాటిస్తూ ఆనందించాడు.

కృష్ణుడు రుక్మిణితో దేవీ! నీవు పతివ్రతవు, సౌశీల్యవతివి. నీతో సమానమైన స్త్రీ ఈ లోకంలో లేదు. దేవకీ తనయుడు మానవలోక ధర్మాన్ననుసరించి గృహస్థువలెనే తన గృహ కృత్యాలను ఆచరిస్తున్నాడని శుకుడు తెలిపి పరీక్షిత్తుతో ఇంకా ఇలా అన్నాడు. రుక్మిణీదేవికి అనేక విధాలైన ఆభరణాలను వస్త్రాలనూ బహుకరించాడు. కోరిన కోరికలు తీర్చాడు.

రుక్మిణిదేవి వలన శ్రీకృష్ణునకు ప్రద్యుమ్నుడు, చారుదేష్ణుడు, చారుదేవుడు, సుదేష్ణుడు, సుచారువు, చారుగుప్తుడు, భద్రచారువు, చారుభద్రుడు, విచారువు, చారువు అనే పదిమంది పుత్రులు కలిగారు. సత్యభామ, జాంబవతి, నాగ్నజితి, కాళింది, మాద్రి, మిత్రవంద, భద్రలకు కూడా ఒక్కొక్కరికి పదిమంది అందమైన కుమారులు ఉదయించారు. పదహారువేలమంది భార్యలలో ఒక్కొక్కరికి పదిమంది

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

పుత్రులు శ్రీకృష్ణునికి ఉద్భవించారు. పుత్రపౌత్రులతో శ్రీకృష్ణుడు శోభించాడు. ఈ విధంగా యాదవ, వృష్టి భోజ, అంధక మొదలైన నూట ఒక్కపేర్లతో ఆ కులం వర్ధిల్లింది.

గోవిందుని నందనుడైన ప్రద్యుమ్నునికి రుక్మి కుమార్తె వలన అనిరుద్ధుడు ఉదర్భవించారు అని చెప్పగా రాజేంద్రుడు మునీంద్రునితో ఇలా అన్నాడు. శ్రీకృష్ణునితో తన శత్రువు కుమారుడికి తన కూతురునిచ్చి ఎలా వివాహం చేశాడు? ఈ సంగతి నాకు తెలియజేయండి. అనగా అప్పుడు శుక యోగి మహారాజుతో ఇలా చెప్పినారంభించాడు. రుక్మి తన కుమార్తెయైన రుక్మవతీ స్వయంవరానికి రాజకుమారులు నందరినీ ఆహ్వానించాడు. ఆ వార్తవిని ప్రద్యుమ్నుడు సంతోషించాడు. ప్రద్యుమ్నుడు రుక్మవతిని వివాహమాడాలనే కోరికతో మేనమామ పట్టణానికి వెళ్ళాడు. రాజ కుమారులపై తీవ్రమైన బాణ సమూహాన్ని ప్రయోగించి తన పరాక్రమాన్ని ప్రదర్శించాడు. రుక్మవతిని తన నగరానికి తీసుకొని వచ్చాడు ప్రద్యుమ్నుడు. ఆ హరిణాక్షిని పరిణయమాడాడు. కృతవర్మ కుమారుడు పద్మముఖి చారుమతిని వివాహమాడాడు. చారుమతి కూడా రుక్మి కుమార్తెయే. రుక్మి మనమరాలైన రుక్మలోచనను అనిరుద్ధునకిచ్చి వివాహం చేయించాడు.


కళింగాధీశుడు రుక్మిని చూచి బలరామునికి జూదంపై ఎక్కువ ఇష్టం కాని ఆటలో నేర్పరికాదు. నీకే విజయం లభిస్తుంది. కళింగాదేశుడు బలరామునితో జూదమాడడానికి సిద్ధమయ్యాడు. రుక్మి ఆహ్వానించగా బలరాముడు అందుకు అంగీకరించాడు. వారిద్దరూ జూదమాడారు. ప్రతి ఆటలో బలరాముడు ఓడిపోగా కళింగరాజు బలరాముని ఎగతాళి చేస్తూ పండ్లు ఇకిలించాడు. బలరాముడు ఒక లక్ష పందెం కాచి రుక్మిపై విజయం సాధించాడు. మళ్ళీ బలరాముడు గెలిచినా రుక్మి జనులను అడిగాడు. అప్పుడు ఆ శరీరవాణి బలరాముడే గెలిచాడు, రుక్మి ఓడిపోయాడని పలికింది.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

రుక్మి బలాబలాలు తెలసుకోలేక విధివశాన బలరాముని చూసి ఇట్లా అన్నాడు. ఆ ఆటకూడా నేనే గెల్చాను. రాకుమారులతో పసువులకాపరులు జూదమాడి గెలువగలరా అని అవహేళన చేశాడు. బలరాముడు రుక్మి పల్లు ఊడగొట్టాడు. శ్రీకృష్ణుడు చూస్తూ ఏమి పలుకక పోయాడు. యధువీరులు విధర్భానగరం కుశస్థలిని చేరారు అని శుకుడు పరీక్షిత్తుతో చెప్పాడు.

***ద.స్క. - ఉ.భా 314వ పద్యం వరకు పూర్తయింది***

**సుబ్రహ్మణ్యపిళ్ళై గిరిధరన్,**
4-1901/5బి, దుర్గానగర్ కాలనీ, గిరింపేట, చిత్తూరు - 517 002.
సెల్ : 9441152387.



This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!